శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్'

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే
ప్రచురింపబడుచున్నది

సంపుటి : 1 | డిశంబరు 1997 | సంచిక - 6

ది. 7-11.97న తిరుమల తిరుపతి దేవస్థానము వారు తిరుమలలో

అత్రిమహర్షి తిరునక్షత్రము

జరిపిన సందర్భమున ఉత్సవములో పాల్గొన్న ప్రముఖులు
(ఎడమ నుండి కుడివైపు) శ్రీ మేడసాని మోహన్, శ్రీయం.కె. శ్రీనివాస భట్టాచార్య,
శ్రీ హెచ్.కె. కేశవాచార్, శ్రీయన్. ఎ. శ్రీనివాసాచార్యులు, శ్రీ డి. ఖిఖనసాచార్యులు

శ్రీ వైఖానస పత్రిక

ఓం నమో నారాయణాయ
ఓం నమో భగవతే వాసుదేవాయ
శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే

ఈ మంత్ర రత్నములను అందఱూ స్మరించుచుండవలయును

వ్యవస్థాపకులు : కీ॥శే॥ **"బాలకలానిధి" దీవి శేషాచార్యులు**

సంపాదకులు :
దీవి విభునసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
వాడవల్లి జానకి రామానుజాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
సంవత్సర చందా	రూ. 70/-
విడి పత్రిక	రూ. 6/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

		పేజి
1.	సంపాదకీయం	1
2.	వేదమన్త్రః	4
3.	పంచమహాయజ్ఞ వివరణము	5
4.	మార్గ శీర్ష ధనుర్మాసములు	8
5.	శ్రీమద్వైఖనస దివ్య సిద్ధాంతములు	11
6.	శ్రీ అత్రిమహర్షి పవిత్ర చరిత్ర	13
7.	శ్రీ వైఖానస పత్రిక - ప్రత్యేక సంచికలు	16
8.	మహర్షుల తైలవర్ణ చిత్రములు	17
9.	శ్రీ వైఖానస గ్రంథములు	18
10.	ఖగోళశాస్త్ర విజ్ఞానము	22
11.	అత్రిమహర్షి తిరునక్షత్రము	25
12.	తెలంగాణా అర్చక శంఖారావం	27
13.	భాగవత పద్యగాథావళి	29

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు - తిరుమల
చిత్తూరు జిల్లా - 517 504
ఫోన్ : 77282

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 520 003
ఫోన్ : 574243

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్'

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే
ప్రచురింపబడుచున్నది

సంపుటి : 1 | డిశంబరు 1997 | సంచిక - 6



ది. 7-11.97న తిరుమల తిరుపతి దేవస్థానము వారు తిరుమలలో

అత్రిమహర్షి తిరునక్షత్రము

జరిపిన సందర్భమున ఉత్సవములో పాల్గొన్న ప్రముఖులు
(ఎడమ నుండి కుడివైపు) శ్రీ మేడసాని మోహన్, శ్రీయం.కె. శ్రీనివాస భట్టాచార్య,
శ్రీ హెచ్.కె. కేశవాచార్, శ్రీయన్. ఎ. శ్రీనివాసాచార్యులు, శ్రీ డి. వికసాచార్యులు

శ్రీ వైఖానస పత్రిక

ఓం నమో నారాయణాయ
ఓం నమో భగవతే వాసుదేవాయ
శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే

ఈ మంత్ర రత్నములను అందఱూ స్మరించుచుండవలయును

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకలానిధి" దీవి శేషాచార్యులు

సంపాదకులు :
దీవి విభవనసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
వాడవల్లి జానకి రామానుజాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
సంవత్సర చందా	రూ. 70/-
విడి పత్రిక	రూ. 6/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

		పేజి
1.	సంపాదకీయం	1
2.	వేదమన్త్రః	4
3.	పంచమహాయజ్ఞ వివరణము	5
4.	మార్గ శీర్ష ధనుర్మాసములు	8
5.	శ్రీమద్వైఖనస దివ్య సిద్ధాంతములు	11
6.	శ్రీ అత్రిమహర్షి పవిత్ర చరిత్ర	13
7.	శ్రీ వైఖానస పత్రిక - ప్రత్యేక సంచికలు	16
8.	మహర్షుల తైలవర్ణ చిత్రములు	17
9.	శ్రీ వైఖానస గ్రంథములు	18
10.	ఖగోళశాస్త్ర విజ్ఞానము	22
11.	అత్రిమహర్షి తిరునక్షత్రము	25
12.	తెలంగాణా అర్చక శంఖారావం	27
13.	భాగవత పద్యగాథావళి	29

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు - తిరుమల
చిత్తూరు జిల్లా - 517 504
ఫోన్ : 77282

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ - 520 003
ఫోన్ : 574243



శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | డిశంబరు '97 | సంచిక 6

సంపాదకీయం

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల యొక్క ఆర్థిక పరిస్థితి, భవిష్యత్ సింహావలోకనము చేసుకున్నచో 1999 సంవత్సరము నాటికి రాగల స్థితి ఆందోళనకరముగా యున్నది.

కరెంటు చార్జీలు, కుళాయి, శానిటరీ చార్జీలు, యింటి పన్నులు, జీతభత్యాలు, మెయిన్‌టెనెన్సు చార్జీలు, దేవాలయ నిర్వహణ ఖర్చులు తప్పనిసరి ఖర్చులు. ఇవి ప్రతి సంవత్సరము పెరుగుచున్నవే కాని తగ్గుటలేదు. రూములకు వచ్చు ఇతర యాత్రికుల సంఖ్య కూడ తగ్గుచున్నది. తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రతి సంవత్సరము రూములు కొత్తవి నిర్మించుచూ వసతి పెంచుచున్నారు. ఎన్నో మఠాలవారు మైసూరు ప్రభుత్వము వారు నూతన సత్రములు కట్టినారు. యింకనూ నిర్మించుచున్నారు. కొందఱు బస్సుస్టాండువద్ద దళారీలను పెట్టి వారికి కమీషను యిచ్చి యాత్రికులకు వసతి కల్పించుచూ వారి సత్రములకు ధనార్జన చేయుచున్నట్లు వినికిడి. యివన్నీ దాటుకుని మన సత్రమునకు రావలసి యున్నది. సంవత్సరములో 365 రోజులు పూర్తిగా రద్దీ వుండదు. దేవస్థాన సత్రాలలో అయినా సంనికి 280 రోజుల పైన రద్దీ వుండదు. ఈ కారణాల వల్ల Occupation తక్కువగా యుండుటచే ఆదాయము పెరుగుటలేదు.

ఉన్న రూములలో దాతలకు, వారి బంధువులకు అగ్రిమెంటు ప్రకారము ఉచితముగా యివ్వవలసి యున్నది. వైఖానసులకు రూముకు యిరవైఅయిదు రూపాయిలు (అదే యితరులకు నూరు రూపాయలు) చొ॥న యివ్వబడుచున్నది. ఈ యిరవైఅయిదు రూపాయిలకే కొందఱు అసంతృప్తితో విమర్శలు చేయుచున్నారు. తగ్గించినా వారికి తృప్తిలేదు. కళ్యాణమంటపం కూడ యితరులకు అయిదువేల రూపాయలు, వైఖానసులకు తగ్గింపు ధరలో వేయిరూపాయలకు యివ్వబడుచున్నది. నాలుగు రూములు, వంటపాత్రలు, కరెంటు చార్జీలు వగైరా అన్నీ ఉచితముగా యివ్వబడుచున్నవి. వంటవారిని కూడ ఈ వెయ్యి రూపాయలలో ఏర్పాటు చేయమని కొందరి సూచన.

సత్రములో యింకనూ చేయవలసిన చిల్లర పనులు వున్నవి. ఆర్థిక పరిస్థితి సరిగా లేక చేయించలేకపోవుచున్నాము. అవసరమైన ఖర్చులు కూడ తగ్గించుకొనుచూ కాలక్షేపము చేయవలసి వస్తోంది.

యికపోతే శ్రీ వైఖానస పత్రిక నిర్వహణ. యీ పత్రిక నిర్వహణ మొదటి సంవత్సరము యిరవై అయిదువేల రూపాయల నష్టంతో నడచినది. చందాదారులు తక్కువ.

పోస్టల్ చార్జీలు పదిహేను పైసలకు బదులు ప్రతి పత్రికకూ ఒక రూపాయి అవుతోంది. లోగడ అమలాపురం వారు ఢిల్లీనుంచి రిజిస్ట్రేషను తెచ్చుకున్నారని అభిప్రాయపడ్డాము. ఆ కాగితములు మనకు రాలేదు. రిజిస్ట్రేషన్ నెంబరు లేనందువల్ల పోస్టల్ చార్జీలలో గాని, పేపరు కొనుటలోగాని తగ్గింపు ధరలు అమలుకాలేదు.

దీనికి చేయవలసిన ప్రయత్నము చేసి ఢిల్లీనుండి ఆర్డర్లు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాము. "శ్రీ వైఖానస అనే పేరుతో కర్నాటక రాష్ట్రంలో ఎక్కడో, ఎవరో, ఎప్పుడో రిజిస్ట్రేషను చేసుకున్నారట. అది సమస్యగా వున్నది. ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలని మన వైఖానసుల వద్ద విరాళములుగా అడగలేదు. ప్రచురణార్థము పంపిన వ్యాసముల ద్వారా సంఘాలవారి ఆర్థిక సహాయము కూడా వుంటుందని ఆశించాము. అది వేఱు విధముగా భావించబడినది.

ప్రతిక పతనమైపోయే రోజులు వస్తున్నాయని కొందఱు, యాజమాన్యమునకు సంఘసేవ లేకుండా పోయిందని, డబ్బుకు గడ్డి తింటారా అని కొన్ని యింకా యింకా విమర్శలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో వైఖానస సంఘాలు వున్నాయి. బాగా నడుస్తున్నాయి. పత్రికకు చందాదారులను చేర్పించి సహాయపడుచున్నందులకు సంతోషము. పత్రికకు ప్రకటనలు గాని, విరాళములు గాని యిచ్చిన వారెంతమంది ? వారి వారి సంఘాల ప్రచారము పత్రిక ద్వారా కావాలని ఆశించుటంలో తప్పులేదు. అందరికీ స్ఫూర్తినిస్తుంది. అయితే ఆ వార్తల ప్రచురణకుగాను యాభైరూపాయలో, నూరు రూపాయలో విరాళము యివ్వమని ప్రార్థిస్తూ ప్రకటన యిస్తే దానిని అపార్థం చేసుకుని, కొన్ని సంఘాలవారు విమర్శించినందున చివరకు ఆ ప్రకటన రద్దు చేసుకోవలసి వచ్చింది. యీ పరిస్థితులలో చందాదారుల సంఖ్య పెరుగక, ప్రకటనలు రాక, విరాళములు లేక నానాటికీ పెరుగుచున్న ముద్రణ వ్యయము భరించలేక ఈ పత్రికను ఎంత కాలము నడపగలమో అర్థము కాకయున్నది. పత్రికను నడుపుటకు బయటవారిని వైఖానసేతరులను ఆశ్రయించి పత్రికకు కావలసిన పేపరు ఒక సంవత్సర కాలమునకు ఉచితముగా సంపాదించుట జరిగినది. సంవత్సరానికి యిరవైవేల రూపాయలు పేపరును తన పేరు ప్రకటించమని కోరకుండా సహాయపడిన దాతకు సహస్ర ప్రణామములు. యాభైరూపాయలు అడిగారని పత్రిక పతనమై పోతుందిని శపించేవారు (వైఖానసులలో), ఒకప్రక్క, గుప్తముగా విరాళము లిచ్చేవారొకప్రక్క వున్నారు. పత్రికను ఉచితంగా పంపాలనేవారు కూడా కలరు. తిరిగి రానున్న సంవత్సరము పరిస్థితి ఏమిటి ? పత్రిక నడపగలమా ? లేదా అనిపిస్తోంది.

శ్రీ విఖనసాచార్యుల వారి తైలవర్ణ చిత్రములు అందరికీ అందించాలని అభిప్రాయపడి శ్రీ బి. నాగిరెడ్డి వారి సహాయముతో వారి "చందమామ" ప్రెస్సులో వారి ప్రత్యేక వుత్తరువులతో అచ్చువేయించి ఒక కాపీ అయిదు రూపాయలకు తిరుమల సభవారి ద్వారా అమ్మకమునకు పెట్టబడింది. అవి అమ్మటానికి పదిహేను సంవత్సరాలు పట్టింది. రెండు రూపాయలకు యిస్తే బాగుండేదని అంటుంటారు. రెండు రూపాయలకు ఎన్ని కాపీలు కావాలంటే రెండు కాపీలు చాలంటారు. అవి అలా ఖర్చవుతూ వున్నాయి.

కీ॥శే॥ పార్థసారథి భట్టాచార్యులుగారుచేసిన సంఘసేవ అనిర్వచనీయము. వారు వ్రాసిన వ్యాస్యాలు లభ్యం కావటంలేదని వాటిని ఒకచోట కూర్చి శ్రీ వైఖానస వైభవము అనే

పుస్తకాలు అయిదువందల కాపీలు అచ్చు వేయటం జరిగింది. సభవారు దానిని సబ్సిడీ ధరతో అయిదు రూపాయలు పెడితే అమ్ముడుపోవటానికి 1984 నుండి పదమూడు సంవత్సరాలు అయినా అవి ఖర్చు కాలేదు.

వైఖానసాగమము అనే పుస్తకం కల్పతరు రీసర్చి అకాడమీ, బెంగుళూరువారు ఇంగ్లీషులో వేసి దానికి Ministry of Human Resources Dept, న్యూఢిల్లీ వారివద్ద ఆర్థిక సహాయము పొంది సబ్సిడీ ధరగా యిరవై అయిదు రూపాయల ధరకు పెడితే మన వైఖానసుల ద్వారా యాభై పుస్తకాలు అమ్మగలిగినాము. అదే తెలుగులో తిరుమల తిరుపతి దేవస్థానం వారిద్వారా అచ్చు వేయించి వైఖానసాగమము పుస్తకము ముప్పైరూపాయల ధరకు పెడితే అన్ని కేంద్రాలలో వెయ్యి కాపీలు అమ్ముకోవటానికి T.T.D. కి నాలుగు సంవత్సరాలు పట్టింది. అందులో సభ ద్వారా వైఖానసుల కమ్మకలిగిన పుస్తకాలు సంఖ్య నూరు దాటలేదు. యిప్పుడు ప్రకీర్ణాధికారం, యజ్ఞాధికారాల పరిస్థితి ఎలా వుంటుందో ?

ప్రస్తుతమున్న పరిస్థితులు విశదీకరించటం జరిగింది. శ్రీ విఖనసాశ్రమ నిర్వహణ, పత్రికా నిర్వహణ, వైఖానసాగమ గ్రంథాలు, ఆచార్యుల వారి చిత్రాల అమ్మకం లేక అందివ్వటములో ఏవైనా లోపాలు కన్పించినవారు సలహాలు పంపితే స్వీకరించి సంఘాభివృద్ధికి పాటుపడతామని మనవి చేస్తున్నాను.

- దీవి విఖనసాచార్యులు

గ్రంథ సమీక్ష

చి॥ డా॥ వేదాన్తం శ్రీ విష్ణుభట్టాచార్యచే రచింపబడిన శ్రీ వైఖానస కల్పసూత్ర ఆంధ్రానువాదము చూడబడినది. ఇందు ధర్మప్రశ్నలు మూడింటికి సంస్కృత మూలముతో పాటు తెలుగులో చక్కని అనువాద మీయబడినది. లోగడ ఇంగ్లీషులోను, సంస్కృతములోను, తెలుగులోను, తాత్పర్యములు, వ్యాఖ్యలు వచ్చియున్ననూ ఈ ప్రస్తుత గ్రంథములోవలె సౌకర్యముగా లేవు. మూలము పెద్ద అక్షరములతో దానికి అనువాదము వెన్వెంటనే లలితమైన భాషలో గలదు. వైఖానస ధర్మ సూత్రములలో గల అమూల్య విషయములు తెలుసుకోదలచిన వారలకు దర్పణమువలె నున్నది. ఈ చిరంజీవి లేఖినినుంచి యింకనూ చక్కని వైఖానస గ్రంథములు రావలెనని ఆశిస్తున్నాము.

ఈ గ్రంథము వేదాన్త నిలయ పబ్లికేషన్, అప్పికట్లవారిచే ప్రచురించబడినది. వెల రూ. 20/- 105 పేజీలు గల 1/8 డెమ్మీ సైజు గ్రంథము, 2-11-97 న తెనాలిలో ఆవిష్కరింపబడినది.

తిరుపతి
19-11-97

సంపాదకుడు
శ్రీ వైఖానస పత్రిక

వేదమంత్రః

డా॥ ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం, కృష్ణా

1) మంత్రః = ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్ ।
సమూఢమస్య పాగ్ం సురే ॥

భావము : సర్వవ్యాప్తియైన విష్ణువు త్రివిక్రమావతారమును ధరించి యీ విశ్వమునంతను మూడుగా విభజించి ఆక్రమించెను. భూమినంతను ఒకపాదము చేతను, (అనగా ఒక అడుగుతో కొలచెను) ఆకాశమును రెండవ పాదముగను, స్వర్గమునంతను మూడవ పాదముగను ఆక్రమించెను. ఈ ప్రకారముగా మూడు పాదములను విస్తరింప చేయగా భూమ్యాది సర్వలోకములు కూడ ఆయన పాదములకంటుకుని యున్న పాంసువుల (ధూళి) వలె వున్నవి. అట్టి విశ్వము నంతర్భూతము గావించుకున్న పరమాత్మ మనకు రక్షకుడుగా యుండుగాక !

2) మంత్రః : త్రీణి పదా విచక్రమే విష్ణుర్గోపా అదాభ్యః ।
తతో ధర్మాణి ధారయన్ ॥

భావము :- సర్వ జగద్రక్షకుడును, ఎవని చేతను కూడ తిరస్కరింపబడనటు వంటివాడును అయినట్టి విష్ణువు సర్వజగత్తును మూడు పాదములచే ఆక్రమించెను. ఎందులకనగా సర్వ ధర్మములను, సర్వ పదార్థములను రక్షించుటకొరకు మాత్రమే అట్లు ధరించెను.

ఈ రెండు మంత్రములను వైఖానస మంత్ర ప్రశ్నలలోని వైష్ణవ సూక్తమందం తర్భూతముగా యున్నవి. శ్రీ విఖనసాచార్యులు వారు 1 వ మంత్రమును విష్ణు ఆవాహనమునందును 2 వ మంత్రమును శ్రీ స్వామికి పాద్యోపచారమునందును ఉపయుక్త పరచిరి. మార్గశీర్షమాసమందు విష్ణ్వర్చనము ముఖ్యముగాన యీ మంత్రములు వ్రాయబడినవి. మార్గశీర్షమాస వ్యాసమును తరువాత పేజీలలో చూడవలయును.

విఖనస కొంబూలములు

★ కృష్ణాజిల్లా, విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ గారైన డాక్టర్ గంజాం పురుషోత్తమాచార్యులు M.D. (AYU) వారిచే హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మించబడిన నూతన గృహమునందు ది. 12-11-97 న గృహప్రవేశము మరియు శ్రీ సత్యనారాయణ వ్రతము జరిపిన సందర్భములో విఖనస తాంబూలము రూ. 101/- లు సమర్పించిరి.

★ వరంగల్ జిల్లా హసన్‌పర్తి శ్రీ ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామివారి ఆలయములో ది. 7-11-97 న శ్రీ మద్వైఖానస మహామండలి - ఉత్తర తెలంగాణా శాఖవారిచేత శ్రీ అత్రి మహర్షి జయంతిని జరిపిన సందర్భములో సంఘ కార్యదర్శి శ్రీ వేదాంతం నరసింహాచార్యులుగారు విఖనస తాంబూలము రు. 51/- లు సమర్పించిరి.

యజ్ఞోవైవిష్ణుః

పంచమహా యజ్ఞ వివరణము

- పరాశరం రామకృష్ణమాచార్య పాకయాజి, కుమ్మమూరు

పంచమహా యజ్ఞములు ఒక యజ్ఞముగా విఖనస ముని నిర్ణయించి చెప్పినారు. "బ్రహ్మయజ్ఞో దేవయజ్ఞః పితృయజ్ఞో భూత యజ్ఞో మనుష్య యజ్ఞ శ్చేతి పంచానా మహరహరనుష్ఠానం" (1 ప్ర-1 ఖం-4 సూ) ఇది 22 యజ్ఞ సంస్కారములలో మొదటి యజ్ఞము. బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్య యజ్ఞము ఈ ఐదు పంచ మహా యజ్ఞములు కలసి ఒక యజ్ఞము అగును. ఇవి ప్రతిరోజు చేయవలసియున్నది. బ్రహ్మ యజ్ఞమనగా వేదాధ్యయనముల చేత దేవతలను తృప్తి చేయుట. ఇది ఉదయం మాత్రము సంధ్యావందనానంతరం నిత్య హోమమునకు పూర్వము గాని తరువాత గాని చేయవలెను. ఉపనయనము జరిగినది మొదలు జీవితాంతము చేయవలెను. దేవ యజ్ఞమనగా అన్నము మొదలైన హోమ ద్రవ్యములచే అగ్నియందు హోమము చేసి దేవతలకు తృప్తి కలిగించుట. ఇది ప్రతిరోజు ఉదయం సాయంత్రము చేయవలయును. పితృ యజ్ఞమనగా బలిహరణము చేతను జల తర్పణము చేతను పితృదేవతలను తృప్తి పొందించుట. భూత యజ్ఞమనగా అన్నముచే భూతముల కొరకు బలిదాన మిచ్చుట. అతిథులకు అభాగ్యతులకు అన్నదానము భోజనము పెట్టుట మనుష్య యజ్ఞము.

శ్లో॥ యత్ఫలం సోమయాగేన ప్రాప్నోతి ధనవాన్ ద్విజః॥
సమ్యక్పంచ మహా యజ్ఞైః దరిద్ర స్తదవాప్నుయాత్॥

(స్మృతి ముక్తా ఫలం)

ధనికులు సోమయాగము చేసి పొందు ఫలితమును బీదవారు పంచ మహా యజ్ఞములు చేయుటచేతనే పొందగలరు.

ప్రతిరోజు గృహస్థులు ఉపయోగించు రోకలి, రోలు, సనికెలు, పొయ్యి, నీళ్ళబిందెలు, చేట మొదలైన వస్తువుల వలన మనకు తెలిసెయో తెలియకనో కొంత జీవహింస జరుగుచుండెను. వీనిని పంచసూనములందురు. ఈ పంచ సూనముల దోష పరిహారము కొరకు పంచ మహా యజ్ఞములు చేయవలయును.

(1) బ్రహ్మ యజ్ఞ వివరణము :- "సర్వ యజ్ఞానామాదిః బ్రహ్మ యజ్ఞః" (9 ప్ర - 13 ఖం - 6 సూ) అనియు "తస్మాదుపనయన ప్రభృత్యేవ ద్విజైః కర్తవ్యో' (9 ప్ర-13 ఖం-7 సూ) అనియు శ్రీ సూత్రమున విఖనోముని చెప్పిరి. నలుబది సంస్కారములలోని ఇరువది రెండు యజ్ఞములకే గాక కామ్య యజ్ఞములకు కూడ మొదటిది బ్రహ్మ యజ్ఞము. ఇది చేయనిదే మిగిలిన యజ్ఞములకు అర్హత లేదు. కావున ద్విజులందరికి ఉపనయనము

మొదలు బ్రహ్మ యజ్ఞము విధిగా చెప్పబడినది. ద్విజులనగా ఉపనయనాధికారము గల బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు "పూర్వేషాం త్రయాణాం నిషేకాద్యాః సంస్కారా విధీయంతే" (8 ప్ర-1 ఖం-3 సూ) వైఖానస కల్ప సూత్రములో చెప్పినట్లు బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు నిషేకము మొదలు సోమ యజ్ఞములలోని చివరిదైన అప్తోర్యామ యజ్ఞము వరకు 40 సంస్కారములు విధించబడినవి. "ఆశ్రమిణ శ్చత్విరో బ్రహ్మచారీ గృహస్థో వానప్రస్థో భిక్షురితి' ' (8ప్ర-1 ఖం-13 సూ) బ్రహ్మచారీ, గృహస్థుడు, వానప్రస్థుడు, భిక్షువు యని ఆశ్రమములు నాలుగు. అన్ని ఆశ్రమముల వారుకూడ బ్రహ్మ యజ్ఞము చేయవలయును.

బ్రహ్మ యజ్ఞమునకు యోగ్యమైన ప్రదేశము : "బ్రహ్మయజ్ఞేన యక్ష్య మాణః ప్రాచ్యాందిశి గ్రామాదచ్ఛది ర్దవ ఉదీచ్యాం ప్రాగుదీచ్యాం వా" ఇత్యాది శ్రుతి ప్రమాణముచే గృహాచ్ఛాదన లేని ప్రదేశమున అనగా స్నానమునకు నదీ తటాక కూపములకు వెళ్ళి అచ్చట స్నాన సంధ్యాదులు చేయునట్లే బ్రహ్మయజ్ఞము కూడ చేయవలయునని ఉత్తమ ఫలితము కలుగునని శాస్త్రము చెప్పుచున్నది. అట్టి అవకాశములేని వారు దేవాలయమున గాని గృహములో దైవ సన్నిధిని గాని చేయవచ్చును.

బ్రహ్మ యజ్ఞమునకు యోగ్యమైన కాలము : "ఉదిత ఆదిత్య" అను శ్రుతి ప్రమాణముచే సూర్యోదయము తరువాతనే బ్రహ్మ యజ్ఞము చేయవలెను. తెల్లవారుఝామున చేయరాదు. "ప్రాతః స్నాత్వా ఽ ధ సావిత్రీం జప్త్వా సంధ్యాముపాస్య చ। సూక్తాని బ్రహ్మ యజ్ఞాంతే జపేత్ ద్వాదశ సంయుతః"" అను క్రియాధికార ప్రమాణముననుసరించి ప్రాతస్సంధ్యావందన అనంతరము బ్రహ్మయజ్ఞము చేయవలెను. "ప్రాతర్మధ్యం దినే వాపి బ్రహ్మ యజ్ఞో విధీయతే' 'ప్రాతఃకాలమున ఏదైన కారణముచే చేయలేకపోయినచో మధ్యాహ్న కాలము నందైనా చేయవలెను. "రాత్రా ప్రహర పర్యంతం దివాకృత్యాని కారయేత్। బ్రహ్మయజ్ఞంచ సారంచ వర్జయిత్వా విశేషతః (స్మృతిముక్తాఫలం). సంధ్యావందనాది క్రియలు పగలు చేయలేకపోయినచో రాత్రి మొదటి భాగమున చేయవచ్చును. కాని బ్రహ్మ యజ్ఞము రాత్రివేళ చేయరాదు. ప్రాయశ్చిత విధిలో చెప్పినట్లు మరుసటి రోజున ఉదయముననే చేయవలెను.

బ్రహ్మ యజ్ఞమునకు యోగ్యమైన ఆసనం : "శుద్ధే దేశే బర్హి రాస్తీర్య బ్రాహ్మమాసన మాస్థాయ" (శ్రీ వైఖానస కల్ప సూత్రం). "అపాం వా ఏష ఓషధీనాం రసః యద్దర్భాః సరసమేవ బ్రహ్మకురుతే' (శ్రుతిః). ఇత్యాది ప్రమాణములచే దర్భాసనముపై గాని దర్భలు పరచి వానిపై కూర్చుండి గాని ' బ్రహ్మ యజ్ఞము చేసిన, జపించిన మంత్రములు గొప్ప శక్తివంతములై సత్ఫలితము శీఘ్రముగా ఇచ్చును. బ్రహ్మాసనమనగా ఎడమ పాదము క్రింద కుడిపాదముపైన కూర్చిండి కుడిమోకాలిపై ఎడమచేతియందు కుడిచేయినుంచి కుడి బొటన వ్రేలితో ఎడమ బొటన వ్రేలిని చుట్టి యుంచి భ్రూమధ్యము చూచుచున్న అది బ్రహ్మాసనమని మరీచి విమానార్చన కల్పమున చెప్పిరి. ఎడమచేతి బొటన వ్రేలికి చూపుడు వ్రేలికి మధ్య కుడిచేతి నాలుగు వ్రేళ్ళ నుంచి కుడిచేతి బొటన వ్రేలితో ఎడమ చేతి బొటన వ్రేలిని చుట్టి యుంచుటను బ్రహ్మాంజలియని స్మృతి రత్నావళి యందు చెప్పబడెను. రాక్షసులు అవ్యక్త రూపములో వచ్చి జప ఫలితములు హరించుటకు ప్రయత్నించుచుందురు. పవిత్రములను ధరించిన హస్తములను

చూచి వారు పారిపోవుదురు. కావున పవిత్రములు ధరించవలెను. యజ్ఞోపవీతమునకు, మౌంజియందు దర్భ పవిత్రమునకు మాత్రము బ్రహ్మ గ్రంథిని ఏర్పాటు చేయవలెను.

ఇతర చోట్ల యిష్టము వచ్చినట్లు వేయవచ్చును. గోపాల పవిత్రమునకు, సువర్ణకృత పవిత్రమును బ్రహ్మ గ్రంథి నియమము లేదు. (చంద్రికా) యిష్టము వచ్చినట్లుగా ధరింపవచ్చును.

బ్రహ్మ యజ్ఞమునందు పఠించవలసిన మంత్రములు : "హరి రోమితి నిర్దిశ్య యత్కర్మ క్రియతే బుధైః । అధీయతే వా రాజర్షే తద్ధి వీర్యోత్తరం భవేత్" (స్మృతి రత్నావళి) వేదాధ్యయనాది క్రియలు చేయునప్పుడు "హరిః ఓం" అని ప్రారంభించుటచే ఎక్కువ ఫలితములు ఇచ్చును. సావిత్రీ మంత్రము ఇషేత్వోర్జేత్వాది మంత్రములు నిత్యము జపించవలెను. "ప్రాఙ్ముఖః సావిత్రీ పూర్వం నిత్యం ఇషేత్వో ర్జేత్వా ఇత్యాది యథాకామం" (శ్రీ వైఖానస కల్పసూత్రం-1 ప్ర-4 ఖం) సావిత్రీ మంత్రమును జపించునప్పుడు "పచ్ఛో ఽర్ధర్చశోవ్యస్తాం, సమస్తాంచ సావిత్రీం జప్త్వా" (9 ప్ర-7 ఖం - 4 సూ) అని యున్నందున, కొందరు ఓం భూః తత్సవితుర్వరేణ్యం, ఓం భువః భర్గోదేవస్య ధీమహి, ఓగ్ం సువః ధియోయోనః ప్రచోదయాత్. ఇతి పచ్ఛుః ఓం భువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ఓగ్ం సువః ధియో యోనః ప్రచోదయాత్ ఇత్యర్ధర్చశః, ఓగ్ం సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య దీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఇతివ్యస్తాం. ఓం భూర్భువస్సువః తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్స ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ఇతి సమస్తాం అధ్యాప్య అని చెప్పచున్నారు. ఈ విధముగా రామదేశి కాహ్నికము మొదలైన గ్రంథములందు కూడ ముద్రించిరి. ఇది సూత్ర విరుద్ధముగా యున్నది. వికనోముని కల్ప సూత్రమున దీనిని గురించి స్పష్టముగా చెప్పి యున్నారు. కావున వైఖానస శాస్త్రముననుసరించువారు ఈ క్రింది విధముగా ఆచరించవలయును. ఓంభూతః తత్స వితుర్వరేణ్యం, ఓం భువః భర్గోదేవస్య ధీమహి, ఓగ్ం సువః ధియోయోనః ప్రచోదయాత్। ఇతి పచ్ఛో వ్యస్తాం। ఓం భూర్భువః తత్స వితుర్వరేణ్యం భర్గోదేవ స్య ధీమహి, ఓగ్ం సువః ధియోయోనః ప్రచోదయాత్। ఇత్యర్ధర్చాం, ఓం భూర్భువస్సువః తత్స వితర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి ధి యోయోనః ప్రచోదయాత్। ఇతి సమస్తాం సావిత్రీం జప్త్వా (9 : ప-2 ఖం -16 సూ) శాస్త్రమునందలి విషయము తెలియనప్పుడు పొరపాటు చేసినను తెలిసిన తరువాత సరిచేసికొనుట విజ్ఞుల లక్షణము. కావున కల్ప సూత్రము నందలి విషయమును ఆచరించి ఇతరులచే ఆచరింపచేయుట మంచిది. "బ్రహ్మయజ్ఞం కరిష్యన్ నిత్య మిషేత్వోర్జేత్వాది యథాక్రమం యజుస్సంహితా మాద్యాం స్త్రీనను వాకాన్వా స్వాధ్యాయం కుర్వీత.." (9 ప్ర - 13 ఖం - 5 సూ) అని వికనసముని కల్ప సూత్రమున చెప్పుట చేతను "నిత్యమిషేత్వోర్జేత్వాది యథాక్రమం తథా యథా కామం తథా యజుస్సంహితాం స్వాధ్యాయం కుర్వీత. అశక్తశ్చేత్ తస్య ఆద్యాన్ ఇషేత్వా, యజ్ఞస్య, శుంధ్వ మితి, త్రీనను వాకాన్వా స్వాధ్యాయం కుర్వీత" అని వాజసేయ భాష్యమున వివరించి చెప్పినందున ఇ షేత్వోర్జేత్వా మొదలు యజుస్సంహితయందలి మొదటి మూడు అనువాకములనైనను అధ్యయనము చేయవలెను. ఇది నిత్య బ్రహ్మ యజ్ఞము. బ్రహ్మ యజ్ఞము యందు జపించు మంత్రములకుగాని సంధ్యావందనాది నిత్యము జపించు మంత్రములకు గాని, దేవతార్చన చేయునప్పుడు పఠించు మంత్రములకుగాని, యజ్ఞాది క్రతువులు యందుగాని అనధ్యాయ దినములైనను దోషము లేదు. (సశేషము)

మార్గశీర్ష, ధనుర్మాసములు

- డా॥ ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం (కృష్ణాజిల్లా)

మార్గశిర మాసము చాంద్రమానమునందుగల హేమంత ఋతువు నందలి తొలి మాసము. దీనికే మార్గశీర్షః, సహాః, మార్గః, ఆగ్రహాయణీకః అను నామములు కూడా కలవు. చాంద్రామానాన గల పన్నెండు నెలలకు కూడా ఆ నెలలోని పూర్ణిమ ఏ నక్షత్రముతో కూడియుండునో ఆ నక్షత్ర నామముతో ఆ నెలలకు పేర్లు ఏర్పడినవి. మృగశీర్ష నక్షత్రమునకు మృగః అనియు, ఆగ్రహాయణీ అనియు పేర్లు గలవు గాన ఆ నామములు సార్థకములైనవి. సహ శబ్దమునకు ఓర్పు, బలము అని అర్థములు. ఈ మాసమునందు ప్రాణులు మంచును ఓర్పుతో సహింతురు. శక్తియుతులౌదురు. వైద్య శాస్త్రమునందు కూడ "దక్షిణాయనం వర్షాశ్శరద్ధేమతౌ, తే మూత్తరోత్తరం సర్వప్రాణినాం బలం వర్ధత ఇతి" అని యున్నది. దక్షిణాయనము నందు వర్ష ఋతువు కంటె శరదృతువునందును, అంతకంటె హేమంత ఋతువునందును, జీవులకు బలము వృద్ధి బొందుననే భావమును చెప్పియున్నారు. అందువలన సహ శబ్దము సార్థకమైనది.

ధనుర్మాసము సౌరమానములోనిది. సౌరమానమనగా సూర్యుడు మేషాది రాసుల యందు ప్రవేశించగానే మాసారంభమగును. ఏ రాశియందు రవి సంచారముండునో ఆకాల మంతయు ఆ రాశి పేరుతోనే ఆ మాసము పిలువబడును. ఉదా॥ రవి మేషరాశియందు అశ్వనీ నక్షత్రమునందు ప్రవేశించగానే మేష మాసము. అరవ సంవత్సరాది అని పంచాంగములయందు వ్రాయుదురు. ఇది చైత్ర మందేవచ్చును. అట్లే వృషభాది మీన పర్యంతము కలసి 12 నెలలు. ధనుర్మాసము వీనిలో అంతర్గతమై యున్నది.

మన నివాసమైన భారత భూమిని (INDIA) మూడు భాగములుగా విభజించిరి. మొదటిది కన్యాకుమారి నుంచి శేషాచలం (తిరుమల శ్రీనివాసుని నివాసమైనది) వరకు గల ప్రదేశము. వీరి వ్యావహారికమైనది సౌరమానము. రెండవది శేషాచలం నుంచి వింధ్య పర్వత శ్రేణి మధ్యగల ప్రదేశము. వీరు చాంద్రమానమును వ్యావహారికముగా గ్రహింపవలయును. మూడవది వింధ్య ప్రభృతి శీతనగాంతము. వీరు బార్హస్పత్యమానమును అనుసరింపవలయును. ఈ విధానమును ధర్మశాస్త్రములు జ్యోతిశ్శాస్త్రము కూడా విధించినవి. మన పంచాగములందు యీ మూడు విధానములు కూడ వివరింపబడియుండను. బార్హస్పత్యమానమనగా బృహస్పతి (గురుడు) రాశియందు చేరిన దినమే వారికి సంవత్సరాదియగును. అందువలన వారికిన్ని చాంద్రమానము వారికిన్ని సంవత్సరనామము ఎప్పుడున్ను భేదముగానే యుండును.

భగవద్వాణియైన గీతాశాస్త్రమందు భగవానుడు తన స్వరూపమును నిర్ణయించి చెప్పుచు, పశువులలో గోవునని యు, చెట్లయందు రావిచెట్టునని యు కాలస్వరూపములో "మాసానాం మార్గశీర్షోహం" అనగా మార్గశిరమాసమే నా స్వరూపమని స్వయముగా నుడివియున్నారు.I. రూపధ్యాన చిత్రావళి" గ్రంథ ద్వితీయ భాగమందు నెలల ఆకారములో మార్గశిరమాసము కూడ విష్ణు స్వరూపగనే నిర్ణయింపబడియున్నది.

I. కుంభకోణం వారు గ్రంథ లిపియందు ముద్రించియున్నారు. 1వ భాగమంతయు స్వామివారి అవతారముల రూప నిర్ణయములున్ను రెండవ భాగమునందు ఆలయముపై చిత్రింపవలసిన రూపములు చెప్పబడినవి. అరువది సంవత్సర ములతో ఆరంభించి అన్నియు చెప్పబడియున్నవి.

వైఖానసాగమమును విస్తరింపచేసిన మరీచ్యాది మహర్షులందరు కూడ విశేషార్చనమును వివరింపుచు మార్గశీర్షమాసముతోనే ఆరంభించిరి. విశేషార్చన నిమిత్తమును, ప్రకారమును, వివరింపుచు మరీచి మహర్షి "ప్రభాతే స్నాత్వా దేవేశస్య మహతేం పూజాం కృత్వా గౌల్యం హవి ర్నివేద్య పానీయా ఽచమన ముఖవాసం దత్వా" అని చెప్పిరి. అత్రి మహర్షి "మార్గమాస స్వరూపో ఽభూద్భగవాన్ కమలాపతిః".... "మాసే ఽస్మింస్తు హవిర్భక్తా విష్ణోర్యః సంనివేదయేత్ । నిత్యంచ హవిషో దానాద్యత్ఫలం స్యాల్లభేచ్ఛతత్ । మార్గశీర్షక మాసస్తు మాసానాం శ్రేష్ఠ ఉచ్యతే । తన్మాసేతుకృతం సర్వమనన్తం ఫలముచ్యతే ।"... "సంవత్సరే ఽపి యన్న్యూ నం సర్వం పూర్ణం భవేద్బుధాః" అని చెప్పిరి. గౌల్య నివేదనం విధించిరి. ఇంకను "ఆలయే వా గృహేవాపి సామాన్యో ఽయం విధిఃస్మృతః". భృగుమహర్షి యున్ను యిట్లే విధించియున్నారు. కావున చాంద్రమానము వాడుకలో యున్న ప్రజలందరు ఆలయమున గాని ఇండ్లయందు గాని మార్గశీర్షమాసమంతయు ప్రభాత సమయమున స్వామిని అర్చించి "గౌల్యో దనము"ను నివేదనము చేసిన యడల సంవత్సరార్చనయందు ఏ లోపము జరిగినను ఆ లోపము పూర్తి అగుటయేగాక సంవత్సరమంతయు కూడ గౌల్యోదన నివేదనా ఫలితము లభించును అనునది శాస్త్రనిశ్చమయమై ఉన్నది. ఈ ప్రకారము జరుగుచుండగా శేషాచల దక్షిణవాసులు ఉత్తర ప్రాంతములకు వలస వచ్చుటగాని లేక మరి ఏ రూపములోగాని వచ్చి స్థిరనివాసము లేర్పరచుకొని క్రమశః దేవాలయముల యందు పాచక పరిచారకాది స్థానములు నలంకరించిరి. తరువాత వారి ప్రాభవమును ఆలయపాలకులైన మహారాజులకు తెలుపుకుని ప్రభువుల మన్ననల పొంది పలుకుబడి సంపాదించుకొనిరి. అట్టి తరి సౌరమాన ప్రాంతీయ ఆచారములనెల్ల ప్రభువులచే చాంద్రమాన ప్రాంత దేవాలయముల యందు ప్రవేశపెట్టించిరి. ఆ కారణముల వలన నేటికి యీ ప్రాంతములో ధనుర్మాస మే ప్రచారములోనికి వచ్చి మార్గశీర్షమాస చరిత్ర, ప్రభావము, మరుగునపడినవి. కాని మా ప్రాచార్యుల వారైన కీ॥శే॥ రొంపిచర్ల కోదండ రామాచార్యులు పాకయాజిగారి కాలము నుండియు మా గృహార్చనలయందును మాచే అర్చింపబడు దేవాలయములందు కూడా నేటికిన్ని ముద్దాన్నమును మాత్రమే ఉషః కాలములయందు నివేదన చేయుట జరుగుచున్నది. కాని యితరములైన చిత్రాన్నాది (పులిహోర మొదలైన) హవిస్సుల నివేదించుట లేదు. ఈ మార్గశిర శుద్ధ ఏకాదశి యందు భక్తులు ఉపవాసముండి ద్వాదశి రోజు ప్రభాత సమయమున స్వామికి విశేషార్చనలు బాగుగా జరిపి గౌల్యము నివేదనం చేయవలయును. గౌల్యం నివేదన చేయుటలో మహర్షులందరు ఏకకంఠముతో బహుదోషశాంతియు, మహత్ఫల ప్రాప్తియు కలదని వక్కాణించిరి. ఈ మార్గశీర్షమున్ను, ధనుర్మాసమున్ను కొంత భాగములు తప్పక కలసి వచ్చును. భృగు యజ్ఞాధికారమునందు "పూర్వపక్షే ధనుర్మాసే వైకాదశ్యాం విశేషతః । వేదాన ధ్యాప మేత్స మ్య గ్గా నై ర్ఋత్తాదిభిః సహ ॥ అని నిర్దేశించిరి. ఈ కారణము చేతనే ముక్కోటి ఏకాదశి నిర్ణయమునందు ధనుర్మాసముతో కూడిన శుద్ధ ఏకాదశి మార్గశీర్షంలోగాని పుష్యంలోగాని శుక్ల ఏకాదశినిగా నిర్ణయింతురు. మిగిలిన అన్ని పర్వముల వలె ముక్కోటి ఏకాదశి స్థిరముగా ఒకే మాసంలోగాక పై రెంటిలో ఏదో ఒకటిగా వస్తుంది. పై శ్లోకములో ఏకాదశి నిర్ణయమేగాని చాంద్రమాన ప్రదేశ దేవాలయములందు ధనుర్మాసము చేయమని కాదు. కావ్ణ భక్తులెల్లరు చాంద్రమాన ప్రాంతమున, మార్గశీర్ష దీక్షయును, సౌరమాన ప్రాంతమున ధనుర్మాస దీక్ష ను పూని వారి వారి ఆలయములలో గౌల్యమును మాత్రమే సమర్పింపవలయునని ప్రార్థించుచున్నాను.

సంవత్సరార్చన యందలి దోషములు పోవునని చెప్పినారు గదా ! యీనెల అర్చనతోనే సంవత్సర దోషములు పోవునా ? అని ప్రశ్న - జవాబు : దివ్య, భౌమా, అంతరిక్షాది ఉత్పాతములుద్భవించినపుడు, క్రియా కాలములు అతిక్రమణము లైనపుడు, సంస్కారములు సకాలములో చేయనపుడు ఆచరించినప్పటికి విధి విహీనమైనపుడు యిట్లే అనేక మారులు ప్రాయశ్చిత్తమును విధించియున్నారు. "శాంత్యా శాంతో భవేద్దోషో వ్యాధయశ్చైష ధైర్యథా। తస్మాత్సర్వ ప్రయత్నేన ప్రాయశ్చిత్తం సమాచరేత్। న కుర్యా చ్చే ద్వినాశాయ భవస్తీతి న సంశయ॥ న్యూనాతిరిక్త వ్యాఘాతః ప్రాయశ్చిత్తేన శామ్యాతి" (భృగు వచనం) ఔషధ సేవనచే రోగము లెట్లు శమించుచున్నవో అట్లే ప్రాయశ్చిత్త క్రియల వలన దోషములు శమించును. ప్రాయశ్చిత్తముల నాచరింపవలె. ఈ ధనర్మాస, మార్గ శీర్ష మాసార్చనలు అర్చనాదులయందు ప్రమాదవశాత్తు జరుగు దోషములకే కాక సంవత్సర ఫల ప్రసాదకములై యున్నవి.

అయితే గౌల్యమనగా నేమి ? గౌల్య నిర్మాణ ప్రకారమునందు మహర్షులందరు ద్రవ్యముల నొకటిగానే నిర్ణయించిరి. కాని పరిమాణములందు కించి ద్భేదములున్నవి. అదేవన.

గౌల్య నిర్మాణ ద్రవ్యములు - వాని పాళ్లు

	ఖిలాధికారం (భృగుః)	మరీచి	అత్రిః
బియ్యము	1	1	1
పాలు	3	3	3
నీళ్లు	$1\frac{1}{2}$	తండులాధికం	$1\frac{1}{2}$
గుడం (బెల్లము)	$0\frac{1}{2}$	$0\frac{1}{2}$	$0\frac{1}{2}$
నేయి	$0\frac{1}{2}$	$0\frac{1}{2}$	$0\frac{1}{2}$
ముద్గసారం పెసరపప్పు	$0\frac{1}{2}$	$0\frac{5}{8}$	$0\frac{1}{2}$

యీ ప్రకారముగా యున్నది. మహర్షులు చెప్పిన ఆరు రకముల హవిస్సులయందు యిది ఉత్తమోత్తమమనియు, విష్ణుప్రీతి కరమనియు చెప్పిరి. అన్ని గ్రంథములయందును యీ అర్చనా సమయమున నృత్త గేయాదిభిః దేవంతోషయేత్ "పురాణ స్తోత్ర సూత్రాద్యైః విష్ణోర్లీలా దిభిః క్రమాత్। కుర్యాత్తేషు విశేషేణ వినోదంత దహస్స్వపి॥ యిలాటి విషయములు చెప్పినందున రకరకముల వాద్యములు నృత్యములు, పురాణేతిహాసములు స్వామికి వినిపించి (శ్రావ్యోపచారము చేసి) సంతోషింపచేసి సత్ఫలితముల పొందనాజ్ఞాపించిరి. మరీచి మహర్షి "తత్తద్దేశ భాషాయం సంస్తూయ" అని చెప్పినందున చాంద్రమాన వాసులు పురాణేతిహాస, వేదపారాయణ, సూత్రముల వినిపింపవలయును. సౌరమానవాసులు ద్రవిడ శ్లోకములను కూడ చదువవచ్చును. అంతేగాని ద్రవిడ భాషను ఆంధ్రులు చదువరాదు. చదువరులైన సోదరులు నా భాషలో తప్పులున్న క్షమింతురుని యాశతో ప్రార్థించుచున్నాను.

ఇతిశమ్.

శ్రీమద్వైఖనస దివ్యసిద్ధాంతము

- దీవి రామకృష్ణమాచార్యులు, తెనాలి

ప్రతి ఆగమ శాస్త్రమునందు దేవతా పూజా విధానములు గాక, ఆ ఆగమశాస్త్ర ప్రధాన దేవత "పరమాత్మ"ను గూర్చిన వివరణ, సృష్టి విధానము మొదలైన విషయములు యోగాదుల ద్వారా చిత్తశుద్ధిని సాధించి మంత్రోపాసనచే పరమాత్మను పొందు విధానము, ఆ యా లోకములందు గల పరమాత్మ నివాస స్థానమునకు తుల్యమగు విధముగా దేవాలయ నిర్మాణ (శిల్ప) విషయములు - అందు పరమాత్మను ప్రతిష్ఠించు "క్రియా"కలాపము, ఆ తదుపరి ఆ పరమాత్మకు నిత్యార్చనలు జరుపు విధానము, నిత్యోత్సవములు, వారోత్సవములు, పక్షోత్సవములు, మాసోత్సవములు, బ్రహ్మోత్సవములు నిర్వహించు పద్ధతులు, ప్రాయశ్చిత్తాది విషయములు, జీర్ణోద్ధరణాది విషయములు మున్నగు కార్యక్రమములను గురించిన వివరణ, చర్యాభాగముతో విపులముగా చెప్పబడును. ఇందు చెప్పబడిన విషయములను పాటించక, ఇతర శాస్త్రములలో చెప్పబడిన విధానమును అనుసరించినప్పుడు తంత్ర సాంకర్యదోషము సంక్రమించును. పై చెప్పబడిన ప్రతి అంశము సంపూర్ణముగా వివరించిన కల్ప సూత్రములలో శ్రీ వైఖానస కల్పసూత్రము సర్వసమగ్రమైనది. ఏ అంశమును వివరించకుండా, ఈ కల్పసూత్రము వదిలిపెట్టలేదు. మానవుని పరిపూర్ణ వికాసమునకు అవసరమైన ప్రతి అంశమును వైఖానస కల్పసూత్రము విపులంగా వివరించి, మానవునికి భక్తిమార్గముద్వారా పరమాత్ముని సాన్నిధ్యమును పొందు తరుణోపాయమును కూడా వివరించి చెప్పినది. అందుకే ఈ కల్పసూత్రాన్ని శ్రీ మద్వైఖనస దివ్య సిద్ధాంతముతో కూడిన భగవత్‌శాస్త్ర మందురు.

ఈ సూత్రకర్తయైన విఖనస మహర్షి సాక్షాత్ విష్ణు పూజా విధానాన్ని శ్రీ మహావిష్ణువు స్వయముగా బోధించ, ఆయన ఆజ్ఞానుసారం మానవులందరూ తరించి మోక్ష మార్గమును తెలుసుకొనగల విష్ణు పూజా విధానాన్ని తన శ్రీ వైఖానస కల్ప సూత్రంద్వారా భూలోకవాసులకు అందజేసి తన జన్మను సార్థకం చేసుకొని, భూలోకంలో నివసిస్తున్న మానవులు తమ మానవజన్మను సార్థకం చేసుకొనగల సులువైన మార్గమును చూపిన తొలి మహర్షిగా విఖ్యాతిగాంచినాడు. విఖనస మహర్షిచే వ్రాయబడిన సూత్రం గనుక ఈ సూత్రాన్ని శ్రీ వైఖానస కల్పసూత్రం అన్నారు. ఇందులో చెప్పబడిన పూజా విధానమంతా శ్రీ మహావిష్ణువుకు సంబంధించినది కాన, దీనిని శ్రీ సూత్రమన్నారు. దైవములలో శ్రీ మహావిష్ణువే అగ్రగణ్యుడు కనుక ఆయనను పూజించే విధానాన్ని లెస్సగా వర్ణించబడినందున వైఖానస కల్పసూత్రాన్ని దివ్యసూత్రం అన్నారు. ఈ సూత్రమున శ్రీ లక్ష్మీ విశిష్టాద్వైత సిద్ధాంతము పొందుపర్చబడి వున్నందున ఈ సూత్రాన్ని దివ్య సిద్ధాంతం అన్నారు. ఈ సిద్ధాంత కర్త విఖనసమునీంద్రుడైనందున ఈ సూత్రాన్ని శ్రీ మద్వైఖనస దివ్య సిద్ధాన్తం అని వ్యవహరించుచున్నారు. ఈ మహర్షి శిష్యులైన భృగువు, మరీచి, అత్రి, కశ్యపులు ఈ సూత్రం ఆధారంగా 4 లక్షల ప్రమాణంగల వైఖానస ఆగమశాస్త్రమును రచించి, మానవులకు విగ్రహారాధనద్వారా మోక్ష మార్గమును చూపి, ధన్యజీవులైరి.

ఈ నల్గురు మహర్షులు కలసి రచించిన శ్రీ వైఖానస ఆగమశాస్త్రము సర్వసమగ్రమైనది. మహోత్కృష్టమైనది. ఇందులో శ్రీ మరీచి మహర్షి ప్రాసిన "విమానార్చన కల్పము" చాలా మహత్తరమైనది. ఇందలి శిల్ప ప్రకరణ అత్యంత అద్భుతమైనది. ఇందులో ప్రధాన విధానములన్నియు వివరంగా చెప్పబడుటచేత, అచ్చటచ్చట అనుక్తమైన సందర్భములలో తాను చెప్పిన విధముగనే వివిధ కార్యక్రమములను ఆచరించమని ఆదేశించెను. ఆ ప్రధాన విషయములందు శిల్ప శాస్త్రంలో వివరించిన ప్రకారం ఆయా విధులను నిర్వర్తించవలెనని శ్రీ మరీచి ప్రబోధించెను. ఈ విధమైన విధులను ఎప్పుడెప్పుడు నిర్వర్తించవలెనో అను వివరమును కూడా శ్రీ మరీచి వివరించి చెప్పియున్నాడు. ఇట్లు చెప్పబడిన సందర్భములలో తప్ప శిల్ప శాస్త్రమునకు దేవాలయ నిర్మాణ వ్యవహారములో ఎలాంటి సంబంధము లేదు. అలా ఆయన ఎందుకు చెప్పారోనని ఆలకించినచో శిల్ప శాస్త్రము కూడా ఆగమ శాస్త్రమువలె సర్వస్వతంత్రమైనదేనను వాస్తవం మరీచి గ్రహించినట్లు తెలియగలదు. ఈ రెండు శాస్త్రములకు గల వ్యత్యాసమేమనగా శిల్ప శాస్త్రములో ఆగమ సంబంధమైన అంశములు తక్కువగానుండును. ఆలాగే ఆగమ శాస్త్రములో శిల్పశాస్త్ర విషయములు స్వల్పంగా నుండును. అర్చనా విధానము, ప్రతిష్టాది కార్యక్రమ విధులను గురించి ఆగమశాస్త్రములో ఎక్కువగా చర్చించబడును. శిల్పశాస్త్ర ప్రకారం అవసరమైన సందర్భాలలో ఆగమ పండితుల సలహా అవసరం. అలాగే ఆగమశాస్త్ర విషయములలో కొన్ని సందర్భాలలో శిల్పిని సంప్రదించమని మరీచి వివరించి చెప్పెను. దివ్యమంగళ స్వరూపంలో నున్న భగవంతుని విగ్రహాన్ని ఆరాధించుటద్వారా శాశ్వత విష్ణులోక ప్రాప్తిని పొందుమార్గమును "శ్రీ వైఖానస ఆగమశాస్త్రము"మానవులకు చూపించుచున్నది.

పంచబేర పూజా విధానంద్వారా మానవుడు మోక్షమును సాధించగల మార్గమును చూపించుచున్న శ్రీ మద్విఖనస దివ్య సిద్ధాన్తం సహాయంతో మానవజన్మ సాఫల్యత నొందును. మానవజన్మ సాఫల్యతకు తోడ్పడగల అర్చనా విధానాన్ని నిర్వర్తించే అర్చకులు మానవులకందించే సేవలు అమూల్యమైనవి. ఇట్టి అమూల్యమైన సేవ లందించేవారు అర్చకులే ఐనా, వారి సేవలకంతటి మహత్తర శక్తి, పవిత్ర ఆగమశాస్త్ర సాంప్రదాయముద్వారా లభించినదనుమాట అతిశయోక్తి కాదు. ఈ ఆగమ శాస్త్రమునకంతటి దివ్య శక్తి; శ్రీ మహావిష్ణువుచే స్వయంగా విష్ణు ఆరాధనా విధానాన్ని అభ్యసించిన శ్రీ విఖనస మహర్షి - ఆ ఆగమశాస్త్రమునకు - మూలపురుషుడైనందున సిద్ధించినది. కలియుగంలో భగవంతుని అవతారం అర్చా రూపంలో సాక్షాత్కరించు గనక - ఆ అర్చావతారానికి వైభవాన్ని చేకూర్చే పూజా విధానానికి కారణభూతమైన శ్రీ వైఖానస ఆగమానికి - ఆ ఆగమ సాంప్రదాయాన్ని అనుసరించి అర్చనలు చేసే అర్చకులు తమ హక్కులను కాపాడుకొనగల సమర్థులన్నమాట నత్యదూరము కాదు. అర్చకత్వ సర్వీసు స్వామివారి మహిమను యినుమడింపచేయగల మహత్తర శక్తి వుంటుంది కనుక - ఆ శక్తి నిరంతరం వారితోవుండి శ్రీవారి దివ్యశక్తిని కాపాడి, ఆ శక్తిద్వారా మానవులకు సులభ మార్గంలో మోక్షమును సాధించుట సాధ్యమగుచున్నందున అర్చక వృత్తికి చెందినవారికి అనువంశిక హక్కులు ఆగమ వ్యవస్థద్వారా సిద్ధించుచున్నవి.

శ్రీ అత్రి మహర్షి పవిత్ర చరిత్ర

- శ్రీమాన్ నారాయణం వేంకటరామాచార్యులు - పొన్నూరు

శ్రీ పావన భారతవని యందు, మహర్షులు, జితేంద్రియులుగ, తపో, యోగ, యాగ, వేద పఠనాదులు నిర్వర్తించుచు లోకకళ్యాణ కారకులు, త్రికాలజ్ఞులు, ధార్మిక, నైతిక, ఆధ్యాత్మిక మార్గదర్శకులు, బ్రహ్మతేజోవిరాజితులు, నిగ్రహానుగ్రహ సమర్థులు, మంత్రద్రష్టలు, మహిమాన్వితులయియున్నారు. కనుకనే భరతభూమి కర్మభూమి, భారతీయులు ఆర్ష సంస్కృతి సాంప్రదాయ పరాయణములు, మరియు ఈ దేశవాసులకే కాక, విదేశీయులకు కూడ పరమపావన మానవ జీవనమునకు, మన మహర్షులు, పెట్టినదే భిక్ష,. చూపెట్టినదే ఇహపరలోక సుఖానందదాయకమయిన, చతురాశ్రమ జీవిత విధానమార్గము. మనుజ జీవిత మార్గదర్శకులు, మహర్షులుగాన వారలజన్మ కర్మ విధానములు, తెలుసుకొనుట, మనకెంతయో యవసరము, యోగ్యములుగాన, మన కాచరణీయములయియున్నవి. ఆ మహర్షులలో అగ్రగణ్యుడు, అత్రిమహర్షి. ఇంకను అత్రిముని ధర్మపత్ని అనసూయాదేవి, పతివ్రతలకు మార్గదర్శిని. ఉత్తమ సతీతిలకము కనుక, ఆ పుణ్యదంపతుల పవిత్ర జీవిత చరిత్ర, మనమిప్పుడు తెలుసుకుందాము.

బ్రహ్మ సృష్టికర్తయగుట

శ్రీమన్నారాయణ నాభి కమలమందు యావర్భవించిన చతురాననుడు, లోక సృష్టి జేయు శక్తిజాలక, భగవదాదేశమున, వెయ్యిదివ్య వత్సరములు, ఘోరతపస్సు చేయగ, శ్రీమన్నారాయణుడు ప్రసన్నుడయి, త్రిగుణాత్మక సృష్టి రహస్యము తెలియజెప్పెను. అప్పుడు సృష్టి రహస్యవేది యయిన బ్రహ్మదేవుడు దేవ, యోగి, ముని, ప్రజాపతి, మను, మానవ, పశు, పక్షి, క్రిమి, కీటక, తరు, లతా, పాషాణాది, జంగమస్థావరాత్మక, త్రిగుణమయలోక సృష్టిని, పంచభూత మిళితముగా చేసి సృష్టికర్తయాయెను.

అత్రిజననము

సృష్టికర్తయగు బ్రహ్మ, ప్రపంచసృష్టికి, తనకు సహాయుడుగా నుండుటకు, మనస్సున అత్రిని పుట్టించెను. అప్పుడు అత్రి తండ్రియగు చతుర్ముఖునితో, తండ్రీ ! నేనేమి జేయవలయును. నీ యాజ్ఞ నాకు శిరోధార్యమని, ప్రణామపూర్వకముగ ప్రశ్నించ, బ్రహ్మ సంతసించి కుమారా ! నీవు, నియమ నిష్టల ఘనమయిన తపస్సు చేసి, లోకరక్షణకు నాసహాయమున కొందరిని సృష్టించి, నేజేయు సృష్టికే దోహదమివ్వవలయునని చెప్పి, అత్రిని తపోవనమునకు పంపి బ్రహ్మదేవుడు యథాక్రమముగా సృష్టి నిర్వర్తించుచుండెను.

అత్రి తపస్సు

అత్రి చతురాననుని యాజ్ఞననుసరించి, తపోవనమున, యమ నియమములతో ప్రారంభించి, బ్రహ్మచార్యాశ్రమ ధర్మము నవలంబించి, మహోగ్రతపస్సు చేయ, కొంతకాలమునకు, నేత్రగోళములనుండి దివ్య తేజోగ్ని కలిగెను. ఆ తేజస్సును దశదిశలు

భరింపజాలక, వెడలగ్రక్క, సముద్రమున బడెను. సర్వజ్ఞుడగు బ్రహ్మ, ఆ విషయము తెలిసి వచ్చి, దానిని తాను ధరించెను. అప్పుడు లోకోపద్రవము తప్పినదని దేవతలు సంతసించి, సోమమంత్రమున బ్రహ్మను స్తుతించిరి. తరువాత చతుర్ముఖుడు ఆ తేజస్సుకు పురుషరూపమిచ్చి, ఇటుల నెను, దేవతలారా ! అత్రి అనసూయల వివాహమయిన తరువాత, అత్రికి నాయంశమున చంద్రుడుదయించును. తిరిగి సముద్ర మధనకాలమందు, సోముడు బుట్టి, అమృతమయుడు, ఓషధీనాథుడగునని చెప్పి, తన లోకమునకు వెళ్లెను. తరువాత అత్రి, తపోవేదాధ్యయనాదు లొనర్చుచు బ్రహ్మచారిగా భాసించుచుండెను.

అత్రి, అనసూయల వివాహము

ఆ సమయమున, దేవహూతీ, కర్దమ ప్రజాపతులకు, శ్రీమన్నారాయణాంశమున, కపిలుడను కుమారుడు పుట్టెను. సాంఖ్యయోగకర్త ఆమెకు తదుపరి తొమ్మండుగురు కుమార్తెలు కలిగిరి. తమ పుత్రికలను బ్రహ్మర్షుల కిచ్చి, వివాహము జేయదలచి, మహర్షులలో అనసూయకు తగిన వరుడు, అత్రియని నిశ్చయించెను. తరువాత, కర్దమ ప్రజాపతి, నైష్టిక బ్రహ్మచారి, బ్రహ్మతేజో సంపన్నుడగు, అత్రిని, సగౌరవముగా ఆహ్వానించి, కన్యారత్నమగు అనసూయనిచ్చి, విధ్యుక్తముగా అత్రి అనసూయలకు పాణిగ్రహణము చేసెను. నవదంపతులగు, అత్రి అనసూయలు, దేవహూతీ కర్దమ ప్రజాపతులకు నయవినయమున పాదాభివందనమొనర్చి, వారల శుభాశీస్సులు పొందిరి. దేవహూతీ కర్దములు చెప్పిన గృహస్థాశ్రమ ధర్మములు గ్రహించి, తమ ఆశ్రమమునకు చేరి, ఆదర్శగృహస్థులుగా స్వధర్మము నాచరించుచుండిరి.

అనసూయా సతీ ధర్మము

అత్రి మహర్షి, అనసూయాసహితుడయి, పరమ గృహస్థుగ విరాజిల్లుచుండెను. అనసూయ అచంచల పతిభక్తితో, అత్రి నిర్వర్తించు తపోయోగ యాగ భగవదారాధనలకు, అవసరమయిన వస్తుపరికర సేకరణ, గృహసమ్మార్జనము, పూజాద్రవ్యాదికములందించుట మొదలగు కైంకర్యములు చేయుచు పతిసేవలో సర్వము విస్మరించుచు ఆనందమయ జీవితమున, అద్వితీయ ధర్మపత్నిగా ఖ్యాతి చెందినది. పతిహృదయమును చూరగొని, పతిజ్ఞానోపదేశమున ఆత్మతత్వవేత్త యయినది. ఆహా ! ఆహార విహార నిద్రామైథునాది వ్యామోహముల జిక్కుపడి, నిజ సుఖశాంతులు లేని, అత్యంత దుఃఖనిలయమయిన, అపవిత్రప్రాకృత సంసార జీవనమునకు, లోక కళ్యాణకారకులుగా, స్వధర్మ నిర్వాహణ కుశలులుగా, జితేంద్రియులుగా, సద్గుణ శీలవంతులుగా, భక్తిశ్రద్ధల భగవత్సేవారూపతపోయోగ యాగవేదాధ్యయనాది సత్కర్మ నిరతులగు మహాత్ములయిన, మహర్షుల, ఆత్మానందరస వాహినుల నోలలాడు గృహస్థ జీవనమునకు ఎంత వ్యత్యాసమో కదా !

"త్రిమూర్తులు అనసూయకు వరములిచ్చుట"

ఈ రీతిగా అత్రిమహర్షి దయ వలన, అనసూయకు, సతీత్వములో సాటిలేని ఖ్యాతి కలిగెను. ఒకనాడు బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు అనసూయా పాతివ్రత్య పరీక్షకై, అత్రి

ఆశ్రమమునకొచ్చి అతిథ్యము కోరిరి. ఆమె మహాప్రసాదమని, ఆతిథ్యమివ్వబోవ వారు మాకొక వ్రతము కలదు. అతిథ్యమిచ్చు గృహిణి, వివస్త్రగా పదార్థము లొడ్డించవలయునని రి. ఆ సంగతి అత్రి చెప్పగా అనసూయ దాని కంగీకరించి, ఆశీనులయిన అతిథుల మీద, పతిపాద స్మరణతో తీర్థమును, మంత్రాక్షితలు చల్లగ, అతిథులర్భకులయిరి. అప్పుడు నగ్నముగా పాత్రలందు పదార్థములుంచి, వస్త్రధారణ జేసి, తిరిగి మంత్రాక్షతలు చల్ల, త్రిమూర్తులయి, భోజనము చేసిరి. మరల వారలమీద మంత్రాక్షతలు చల్లి, పసిపాపలను చేసి, ఉయ్యాలలో పరుండబెట్టి, లాలి పాటలాలించుచుండెను. ఈ సంగతి తెలిసి, సరస్వతి, లక్ష్మీపార్వతులు వచ్చి, అనసూయను పతిభిక్ష నడిగిరి. ఆమె బాలురను చూపి మీ పతులను మీరే తీసుకొనుడని చెప్పెను. లోకమాతలు, సంభ్రమాశ్చర్యములు పొంది, మా పతులను యదాస్థితిగా మాకివ్వమని వేడుకొనిరి. అప్పుడు అనసూయ మంత్రాక్షతలు చల్లి, బాలురను త్రిమూర్తుగా చేసి జగన్మాతలకిచ్చెను. వారు తమ పతుల చెంతకు చేరి,అనసూయా పాతివ్రత్య మహిమకు అబ్బురపడి, కొనియాడిరి. సరస్వతీ లక్ష్మీపార్వతులతో కూడి, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అత్రి అనసూయలననుగ్రహించి, మీకు మా అంశముల ముగ్గురు పుత్రుల పుట్టి లోకోద్ధరణ జేయగలరని వరమిచ్చి భార్యా సహితులయి, తమ తమ నెలవులకు వెళ్లిరి. జగన్మాతలకు, అత్తగారగు అదృష్టము, మహిమాన్వితయగు అనసూయకు కాక ఇతరులకెవ్వరికి కలుగును !

అత్రి సంతానార్థియై తపస్సు చేయుట

అటు పిమ్మట అత్రి అనసూయా సహితుడయి, ఋతుపర్వతము మీద, దేవదేవుని గురించి నూరు సంవత్సరములు ఘోర తపస్సు జేయ ఆ తపోగ్నికి గడగడలాడ లోకోపద్ర వనివారణకై, త్రిమూర్తులు అత్రికి ప్రత్యక్షమయిరి. అత్రి మహర్షి వారలకు వందనమాచరించి, నేను దేవదేవుని కొరకు తపస్సు చేయుచున్నాను. మీలో దేవదేవుడెవరో చెప్పవలసినదనియడుగ, దానికి త్రిమూర్తులు మాలో మాకు భేదము లేదు. మా యనుగ్రహమున మీకు సత్పుత్రులు ముగ్గురు, మా అంశల కలుగుదురని వరములిచ్చి, అంతర్ధానము చెందిరి. తదుపరి కొంత కాలమునకు అత్రి నేత్ర గోళములనుంచి బ్రహ్మాంశమున చంద్రుడుదయించెను. తరువాత క్రమముగా, అనసూయాదేవి గర్భమున నారాయణాంశమున దత్తాత్రేయుడు, రుద్రాంశమున దూర్వాసుడు పుట్టిరి. ఆ మువ్వురు దినదిన వర్ధమానులగుచు, తల్లిదండ్రులకు అధికానందము కలిగించుచుండిరి. ఇట్లుండ ఒకనాడు అత్రి మహర్షి అనసూయతో సాధ్వీ ! నేను వానప్రస్తుగ వెళ్లుచున్నాను. నీవు నాతో వచ్చెదవా ! లేక పుత్రుల దగ్గర యుందువాయని యడుగ, స్వామీ! తమకు తెలియని విషయము లేదు. పుత్రులను పెద్దవారినిజేసి, వానప్రస్థులుగా మన మిద్దరము వెళ్ళుదమని అనసూయ పలుక, ఆ మాట తనకు ధర్మమని తోచి, అత్రి అంగీకరించి, ఆ సమయమున పృథు చక్రవర్తి జేయు అశ్వమేధ యజ్ఞమునకు ధనార్థియయి వెళ్లెను. (సశేషము)

శ్రీ వైఖానస పత్రిక - ప్రత్యేక సంచికలు

కార్యదర్శి

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల

పత్రికలను సంస్థలద్వారా నడపటంలో గల సాధక బాధకాలు తెలుస్తున్నాయి. సంస్థయొక్క ఆదర్శాలను, ఆశయాలను ప్రతిబింబించేటట్లు నడపాలని అనుకుంటాము. కాని అనుకున్నవన్నీ అవుతాయా ? సంస్థల సభ్యులు, పాఠకులు ముఖ్యము. పత్రిక నడచిన నాలుగు రోజులు నలుగురినీ మెప్పించటం, వారి అభిప్రాయాలను ఆదరించటం అవుసరముగా కన్పిస్తోంది. ప్రతి సంచికలోను సిద్ధాంత విషయాలు వ్రాయబడుతోంది. అలాకాకుండా కొన్ని నెలలలో సిద్ధారత విషయాలు తగ్గించి వున్న 32 పేజీలలోనే యితర విషయాలకు ప్రాధాన్యత నిస్తే అందరికీ తృప్తి కలగవచ్చునేమో ప్రయత్నించి చూద్దామా ?

1) వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ వారు మూడుమాసముల కొకసారి వారి వార్తలన్నీ కలిపి అచ్చు వేయించి వారి ఖర్చులతో అనుబంధముగా యిస్తారు. అవి అక్టోబరు, జనవరి, ఏప్రిల్, జులై నెల సంచికలతో వస్తాయి.

2) డిశంబరు నెలలో పంచాంగము/క్యాలెండరు పత్రికతో అనుబంధముగా వుంటుంది.

3) అర్చక కాంగ్రెస్, అర్చక సేవా సమితి, అర్చక సంక్షేమ సంఘాలు, అర్చక మండలులు, యువజన సంఘాలు ఎన్నో వున్నాయి. ఆ యా సంఘాల కార్యక్రమాలు అన్నీ వస్తే ఫిబ్రవరి నెల సంచికను వైఖానస అర్చక సంఘాల సంచికగా వేద్దాము. డిశంబరు నెల 31 వ తేదీకి విజయవాడ ఆఫీసుకు వివరములు పంపవలెను.

4) మహిళలకు ప్రత్యేక సంచికగా మే నెల సంచిక వేద్దాము. ప్రత్యేకించి మహిళలకు ఏ యే విషయాలు అందివ్వాలో వారు ఆలోచించి మార్చి నెలాఖరులోగా వ్యాసములు పంపవలయును.

5) వైఖానస దేవాలయములు ఒక్కొక్కటిగా వేసి మా వ్యాసములు ముందు వెనుక వేశారనే దానికంటే ఆగస్టు నెల సంచిక దేవాలయ సంచికగా వేద్దాము. జూన్ నెలాఖరులోగా వ్యాసములు పంపవలయును.

6) వైఖానస శ్రేష్ఠుల పరిచయ పత్రికగా నవంబరు నెల పత్రిక వేద్దాము. సెప్టెంబరు నెలాఖరులోగా వ్యానములు పంపవలయును.

అక్టోబరు 97 సంచిక 5 వ పేజీలో వ్రాయబడిన వ్యక్తులపై వ్యాసములు పంపవలయును.

7) విమర్శనా వేదికతో ఒక ప్రత్యేక సంచిక వేయబడును. శీతాకాలము నవంబరు నెల సంచిక దీని కొఱకు కేటాయించబడును. పత్రికపైన, సంపాదకర్గముపైన, సభపైన, శ్రీ వికనసాశ్రమ నిర్వహణపైన మొత్తముగా శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభపైన గల అభిప్రాయములు, విమర్శలు, ఆ సభ నిర్వాహకుల లోపాలోపములు వ్రాసి పంపినచో వాటిని యథా తథముగా (edit చేయకుండా) ఒక సంచికలో ప్రకటించబడును. సెప్టెంబరు నెలాఖరులోగా వాటిని విజయవాడ ఆఫీసుకు పంపవలయును.

8) వైఖానసులకు సంబంధించి కావాలనుకునే ప్రత్యేక అంశములు యింకేమైనా వున్నచో తెలుపవలయును. వాటిని మిగతానెలలు అనగా మార్చి నెల, జూన్ నెల సంచికలలో ప్రచురించవచ్చును.

ఈ విధముగా 1998 సంవత్సరము ప్రచురించి అందరికీ ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించాలని వున్నది. పై అంశములను ప్రతినెలా గాని, అప్పుడప్పుడుగాని ఒక్కొక్కటిగా ప్రచురించటంలో వచ్చుచున్న విమర్శలు, అసంతృప్తి నివారణ కాగలవు. కొందరు వైఖానసులకు లోకజ్ఞానము, వినోదము కొఱకు యింకనూ కొన్ని అంశములు సూచించినారు. వాటిని 1999 సంవత్సరము నాటికి ఆలోచిద్దాము.

పైన సూచించిన సంచికలలో ఖాళీ ఏర్పడినచో వైఖానసము, దాని విశిష్టత, వైఖానస గ్రంథములు, సిద్ధాంతములు, వేదాంత విషయములను ప్రచురించవలసియుండును. ఇవి నిత్యావసరములు కావని కొందఱి అభిప్రాయము.

ఈ ప్రణాళిక కొంతమంది పాఠకుల మనోగత భావములు, ఉత్తరములు, వారి అభిప్రాయములనుబట్టి తయారుచేయబడినది. ఇందులో మార్పులు, చేర్పులు, సలహాలు ఉన్నచో తిరుపతి ఆఫీసుకు డిశంబరు నెలాఖరులోగా వ్రాయవలెను.

మహర్షుల తైలవర్ణచిత్రములు

కార్యదర్శి, SVDSV సభ, తిరుమల

అక్టోబరు 1997 పత్రికలో భృగు, మరీచి, అత్రి, కశ్యపుల తైలవర్ణ చిత్రములు వ్రాయించు విషయమై తెలుపబడినది. ఒకరిద్దరు చిత్రములు వ్రాయగల ఆర్టిస్టుల పేర్లు తెలిపినారు. సంతోషము.

ఒకరిద్దరు ఆ చిత్రములు వ్రాయించుటలో తొందరపాటు వద్దని శాస్త్రోక్తముగా వుండవలెననియూ వ్రాసినారు. అదికూడ మంచి మాటయే కాని వారింకొక సూచన చేసినారు. అదేమంటే "శ్రీ వికనసాచార్యులవారికి ఇద్దరు భార్యలుండగా, భార్యలు లేకుండా వారి పటములు వ్రాయించి లక్ష్మీవిశిష్టాద్వైత సాంప్రదాయమును పాడు చేసినారనియూ, దానిని సవరించవలెననియూ, ఋషులు కూడ భార్యా సమేతులుగా వుండాలేగాని ఒక్కరుగా వుండరాదనియూ చెపుచూ అట్లు లేనిచో మీకు దుష్ఫలితాలు కలుగుతాయని" వ్రాసినారు.

మాకు, ఈ సంస్థకు ఋషుల శాపాలు కూడా తగులుతాయేమోనని భయముగాయున్నది. అందుచే పండితుల అభిప్రాయము వచ్చిన తర్వాత సభయొక్క కమిటీ ముందుంచి వారి నిర్ణయానుసారము చిత్రములు వ్రాయించబడును.

అంతవరకూ ఈ కార్యక్రమము వాయిదా వేయబడును. రూప ధ్యానములు, వారి లక్షణములు, మిగతా వివరములు పంప ప్రార్థన

శ్రీ వైఖానస గ్రంథములు

శ్రీ అత్తిలి గోపాలకృష్ణమాచార్యులు
నరసాపురం

(గత సంచిక తరువాయి)

2. యజ్ఞాధికారము : భృగుముని రచితమయిన యజ్ఞాధికారము T.T.D. వారిచే రెండుసార్లు (1953, 1983) నాగరాక్షములలో ముద్రించబడినది. దీనియందు 51 అధ్యాయములున్నవి. ఈ గ్రంథముకూడా, క్రియాధికారము వలెనే, కర్షణాది ప్రతిష్ఠాంతమైన దైవిక విభాగమును, ఉత్సవాదులను, ప్రాయశ్చిత్తాదులను విస్తరించి చెప్పెను. ఏ ఏ అంశము లేయే (అధికార) గ్రంథములనుండి స్వీకరించదగునో వానిని వైనముగా భృగువు ఈ క్రింద పొందుపరచిన విధమున నిర్దేశించెను. విశేషాలు : "యజ్ఞాధికారములో ఇట్లు కొన్నియున్నవి. "మంత్రాలు, ఉపచారాలు, ఉత్తరాధికారముతోను," నామ - వర్ణ - క్షరాదులు "వర్ణాధికారములోను" నిరుక్తాధికారములోను, ఉత్సవములు "యజ్ఞాధికాములోను", అగ్నికార్య విశేషాలు "పురాతంత్రములోను" వీనిలో థేనియందును చెప్పబడనివి "ఖిలాధికారములోను' 'విగ్రహాదుల ప్రమాణములు (కొలతలు) "మానాధికారములోను", అర్చనము, అభ్యంజనము, మిగిలిన కృత్యములు "ప్రకీర్ణాధికారములోను" (ఉత్తర తంత్రోక్తములైన సార్వత్రికములుగా గ్రహింపదగును.) చెప్పబడినట్లు ఆచరించదగును. యజ్ఞాధికారము 51 వ అధ్యాయములో 43 నుండి 48 శ్లో. "మంత్రాంశ్చైవోపచారాంశ్చ ఉత్తరోక్తవదాచరేత్ । నామవర్ణకరాదీని వర్ణాధికరణోక్తవత్" ఋషిచ్ఛందోధిదేవాంశ్చ క్రియాధికరణోక్తవత్" "నిత్యార్చనం నిరుక్తోక్తం యజ్ఞేచోత్సవఈరితః" అగ్నికార్యవిశేషంచ పురాతన్రోక్తవచ్చరేత్" "యద్యచ్చాస్త్రేష్వనుక్తం తత్ప్రిలాధికరణోక్తవత్" అర్చాపరిచ్ఛేదనంచైవాభ్యంజన విధింతథా కర్మశేషంచ సర్వత్రప్రకీర్ణక విధానతః"మానోన్మాని ప్రమాణాని మానాధికరణోక్తవత్ (ఇవి నాలుగువి) 1) మానము 2) ఉన్మానము 3) ప్రమాణము 4) ఉపమానము (ప్ర.కీ. 133 వ పుట) అర్చన స్యాధికారోక్తవిధిస్సార్వత్రికోభవేత్ । తంత్రోక్తరేషు విధయస్సర్వేసార్వత్రికాఃమతాః ॥ వర్ణాధికారములోని వాక్యములు ధ్యానముక్తావళి వ్యాఖ్య (ప్రభ) యందు చాలాచోట్ల ఉట్టంకింపబడినది. ధ్యానము మూలగ్రంథమునకు భృగుప్రోక్తమైన వర్ణాధికారమాధారమని తద్గ్రంథకర్త వైనతేయ భట్టాచార్యులవారు కంఠోక్తిగానే చెప్పియున్నారు. మరియు భృగుముని ఈ గ్రంథములో భగవానుని నవాహ్నిక దీక్షాయుక్తమైన ఉత్సవమునం దే దినమునం దే వాహనముపై ఊరేగింపు జరుపవలెనో ఈ రీతిగా సూచించెను. "హంసః ఫణీంద్రో హనుమాన్ మృగేంద్రః పక్షిరాట్తథా । దంతావళరథ్యాశ్చ శిబికా పుష్పమంటపః । ఉత్సవేదివసేశ్రీమాన్ తానారుహ్య యథాక్రమమ్ । అర్చా ఽవతార మహాత్మ్యం లోకానాందర్శయేద్ధరిః (భావము సుగమము) తిరుపతిలోగూడ నేడీవాహనములను తోచినట్లుపయోగించుచున్నారు.

అగ్నికల్పనము ఉత్సవదినసంఖ్య - ఇందు స్పష్టముగా చెప్పబడినది. ఎట్లన ఉత్తమోత్సవమునందు - పంచాగ్నులు (సభ్యము, ఆహవనీయము, అన్వాహార్యము, గార్హపత్యము, అవసథ్యము), మధ్యమోత్సవమునందు త్రేతాగ్నులు అనగా గార్హపత్యము, అన్వాహార్యము, ఆహవనీయము, అధమోత్సవమునందు సభ్యాగ్నియొక్కటియే కల్పింపదగును.

భృగువు ఈ గ్రంథములో అర్చనము 1) అమూర్తము, 2) సమూర్తము అనిద్వివిధమనీ, మొదటిది అగ్నియందు హోమము చేయుట, రెండవది బేర (విగ్రహ) పూజ అనీ, అమూర్తము యజమానుడు లేనిచో ఆగిపోవుననీ, సమూర్తము శాశ్వతమనీ, శ్రేష్ఠమనీ వక్కాణించెను. (యజ్ఞాధికారము - ప్రథమాధ్యాయము - 10, 11 శ్లోకాలు) మరియు వేదోక్తమైన మార్గమును బట్టి వేద మంత్రములతో సర్వలోకేశ్వరుడైన శ్రీహరిని అర్చింపవలెను..... గ్రామాగ్రహారములలో నిత్యము విష్ణ్వర్చనము జరిగినయెడల అందలి జనులకు సర్వసిద్ధులు, పుత్రపౌత్రాభివృద్ధి కలుగును అనియు (1వ అధ్యాయం, 5 - 8 శ్లో) ఈ గ్రంథములో చెప్పబడినది. మరియు నీగ్రంథములో భృగుముని ఉత్సవ దిన సంఖ్యను (1, 2, 3, 7, 9, 11, 13, 15, 21 దినములు) నిర్దేశించుచు నవాహ్నికమును (సర్వకాఒకము) సమర్థించెను. అంకురార్పణ - ధ్వజారోహణాదులు, ఉత్సవదినమునకు పూర్వ దినమున చేయవలెనని విధించెను. అట్లే యాగశాలను ప్రతిష్టోక్త ప్రకారము నిర్మింపవలెను. ఉత్తమోత్సవమునందు పంచాగ్నిప్రణయనము చేయవలెను. మధ్యమోత్సవమున త్రేతాగ్నులను అధమోత్సవము నందు సభ్యాగ్ని యొక్కటి మాత్రము కల్పింపదగును.

బలి విశేషములుగా - ముద్గ నిష్పావక కుళుత్థమాషతిలాపూపలాజియవసక్తువులను నవాహ్నికోత్సవమునందొక్కక్కరోజున ఒక్కొక్కటిగా గ్రహింపదగుననియు, ఇవి లభింపని యెడల అన్ని రోజులలోను ముద్గాన్నమునుపయోగింపదగుననియు వ్యవస్థీకరించెను. రాజోపచారములుగా - దర్పణ చామర ఛత్ర వ్యజన తురుగ నృత్తగీతవాద్యములను - వైష్ణవమంత్రోచ్చారణపూర్వకముగా సమర్పింపవలెనని వక్కాణించెను. పిమ్మట వేదమంత్రములను, వివిధములగు స్తుతులను వినిపింపవలెనని చెప్పెను. మరియు ఏక - ద్వి - త్రిదినోత్సవములు, శ్రద్ధోత్సవము - ఎట్లు జరుపవలెనో విపులముగా పేర్కొనెను. రథాశ్వగజశిబికావాహనోత్సవములకు, ముందు వానిపై భగవానునారోహింపజేయునప్పుడు వరుసగా "రథంతరమసి" "అశ్వా ఽసి; హయో ఽసి" "ఇంద్రస్యత్వా, గాయత్రీ (తత్సవితుః) ప్రతద్విష్ణుః అను మంత్రములను పఠింపవలెనని సూచించెను; ఆవరణములోను, ఆలయములోను ప్రదక్షిణత్రయమును వివరించెను. పిమ్మట ప్రాయశ్చిత్తములను వివరించుచూ, వాహనపతనము, దీపాదిపాత్ర పతనము, ధ్వజమున కగ్నిస్పర్శము, నిత్యాలోపము, కాలాతిక్రమణము, ఉపచారలోపము, యాత్రయందు మరణము సంభవించుట, రథభంగము ధ్వజపటాదులు లక్షణహీనమునై యుండుట, అస్పృశ్య స్పర్శనములు, ధ్వజము తలక్రిందులుగా కట్టుట, ధ్వజారోహణమానుట, విఘ్నములు

సంభవించుట - మున్నగువానికి చేయవలసిన ప్రాయశ్చిత్తములు విస్తరించి వివరింపబడెను, ఏకవింశపె (21) దినోత్సవమునందు ఏ రోజున ఏ ఏ వాహనమునుపయోగింపదగునో విపులీకరించెను. మరియు రథయాత్ర - 21, 14, 9, 7 రోజుల ఉత్సవములలో మాత్రమే చేయవలెనని నిష్కర్ష చేసెను.

పరివారము - ఏ యుత్సవములో ఎంతమంది యుండవలెనో భృగువు సృష్టీకరించెను. అట్లే యాన వాహకులు ఎందరుండవలెనో నిర్ణయించెను (16-8-4 మంది యధోచితముగా నుండవలెను). విప్ర క్షత్రియ వైశ్య శూద్రులు వాహకులుగా ఉండవచ్చునని తెల్పెను. గజవాహనోత్సవమునందు చాలా విశేషములను - గజాలంకారము - భగవదలంకారము నిర్ణయించెను. ఆచార్యుడంకుశమును, అర్చకులు ఛత్రము చేత పట్టుకోవలెనని నిర్దేశించెను. 2 - 3 క్రోసుల దూరము స్వామి వెళ్లినచో మరునాడు హోమబలిహరణాద్యాది కృత్యములు చేయవలెనని వ్యవస్థీకరించెను. వాహకులను - గరుడ, హనుమదాదులుగా భావింపవలెనని చెప్పెను. తిరిగివచ్చిన తరువాత చేయవలసిన పూజా విశేషములను నీరాజన ప్రకారమును, స్తోత్ర పాఠములను, ఉత్సవకాలావధిని, తీర్థ (ఉత్సవ) కాలావధిని, అవభృధ ప్రకారమును, సముద్రస్నాన విధానమును చాలా విస్తరించి ఆచరించు యజమానార్చకులకును, ఇతర జనులకును మిక్కిలి శ్రద్ధాభక్తులు కలుగునట్లు నిబంధించెను. ఇది యపూర్వ నిబంధన గ్రంథము.

3. **ఖిలాధికారము** : భృగుముని రచితమయిన యీ గ్రంథరాజమునందు అపూర్వములైన విశేషాంశములెన్నో యున్నవి. "ఖిలము అనగా శేష భాగము" అని యర్థము. (భారతమునకు హరివంశము ఖిలభాగమని యభిజ్ఞులు వక్కాణింతురు). ఖిలత్వము అనగా ఖిలత్యం నామ శ్లో॥ వక్తవ్యమ వశిష్టం యత్కర్మకాండాదిషు త్రిషు / తత్సర్వముచ్యతే యత్ర, తస్యసాఖిల కాండతా" (Ref : p1"' యాజ్ఞిక్యుపనిద్వివరణము of పురుషోత్తమానందతీర్థుఃు) అనగా కర్మ - జ్ఞానోపాసనా కాండలు మూడింటియందును చెప్పవలసినదేదో, అది యెందు చెప్పబడునో ఆ గ్రంథమునకు "ఖిల కాండము" అని వైదికపరమైన యర్థము. ఈ సువిశాలమైన యర్థమును సంక్షేపించి శేషభాగముగా చెప్పబడుచున్నది. అయినను ప్రకృతమీయర్థమే శ్రీ శాస్త్రగ్రంథముల పరముగా భృగురచనల శేషభాగము అనుటలో ఆక్షేపము లేదు. పేరెట్లున్నను భృగురచనలలో మునుపు చెప్పిన విషయములు కూడా ప్రకృత కృతియైన ఖిలాధికారములో చేరియున్నవి కొన్ని లేకపోలేదు. క్రొత్తవి చాలా ఉన్నవి. ఇందు 43 అధ్యాయములున్నవి. ఇది 1961 లో T.T.D. వారిచే నాగాక్షరములలో ముద్రిపంబడియున్నది. తక్కినవీనిలో నున్నట్లే యిందులో కూడా కర్షణాది ప్రతిష్ఠాంతముగా గల దైవిక విషయములు వివరింపబడినవి. ఇందలి ఆరవ అధ్యాయములో విమాన భేదములు 32, తల్లక్షణములు చెప్పబడినవి. ఇన్ని విమాన భేదములే గ్రంథములోను గానరావు. ఆవరణ లక్షణము, ఆవరణ భేదములు, మండప లక్షణము, తద్భేదములు, ఆసన

లక్షణము - తద్భేదములు, శ్రామణికాగ్నికుండ లక్షణము అష్టాదశ గణములు (దేవర్షి పితృదైత్యదానవాసుర గంధర్వాప్సరోయక్ష రాక్షసనాగభూతపిశాచా నాకృష్ట్య మృత ముజ్జీవితృ రోహిణ్యార్యాసంజ్ఞికములు) నవ విధ స్నపన భేదములు, సాకార - నిరాకార భేద్వయోక్తమైన ఆరాధన విధానము - తల్లక్షణము, ప్రతిమా ఒ ఒరాధన ప్రాశస్త్యము (20 వ అధ్యా - 16 - నుండి 23 శ్లో) బేరపూజా వైశిష్ట్యము, ఆలయార్చన విధానము, మరియు మానస-హోమ-బేర పూజలను మూడింటిని, శాంతికము - పౌష్టికము - నిష్యతి - అభిచారికము, అను నాలుగు రీతులైన హరి పూజా విధానములను, శ్రీ పంచక దినములు (పూర్ణిమ, అమావాస్య, శుక్ల కృష్ణ పంచమీ తిథులు, ఉత్తర ఫల్గుణీ నక్షత్రము), దుర్గాపంచకదినములు (శుక్ల, కృష్ణ, చతుర్దశీతిథులు, శుక్ల, కృష్ణ, నవమీ తిథులు, కృత్తిక నక్షత్రము), కైశికగానము, ఉపచార పర్యాయములు (ఉపచార - భోగ - విగ్రహములు), మహాగోపాంగ ప్రత్యంగములు, పంచవిధ హవిస్సులు (శుద్ధాన్న - పాయస - కృసర - గౌళ్యన్న - యానుకములు), శ్రామణకాగ్ని కుండ కల్పనము, ద్వ్యాతింశదుపచారములు, దశావతార ప్రతిష్ట, నిత్యార్చనక్రమము, నవ విధార్చనము, నవ విధస్నపనము, అష్టాదశ గణ స్వరూపములు మున్నగు అపూర్వమైన విశేషాంశములెన్నో యిందున్నవి. మరియు దానము - యజ్ఞము - బేరపూజ అను యీ మూడింటిలోను బేర పూజ శ్రేష్ఠమనీ, ఏలయన ఇది తక్కినవానివలె గాక, యజమానుడు లేకున్నను లోకములో శాశ్వతముగా నిల్చియుండునని స్పష్టీకరింపబడెను. ఆలయార్చనము వైఖానస సూత్రములో విపులముగా చెప్పబడలేదు. గృహ ఆలయార్చనలు రెండును వేదచోదితములే. సూత్రకారుడు చెప్పవి ఈ విశేషములను నేను (భృగువు) చెప్పచున్నాను అనియు ఖిలసంహితలో కానవచ్చుచున్నది. మరియు నీ గ్రంథమునందే త్రివిధములగు పూజా విధానములలో (మానస - హోమ - బేర విధానములలో) బేర పూజ విశిష్టమైనదనీ, అగ్న్యాధానము చేయలేనివారికి విష్ణ్వాలయమే అగ్నిహోత్రమని బ్రహ్మ చెప్పెననీ గ్రామమధ్యమందు చేయబడు దేవాలయార్చనము ఆ గ్రామవాసులకు అగ్నిహోత్ర కృత్యము వంటిదనీ విశేషించి చెప్పబడెను. "ఖిలాధికారము" అను పేరు భృగుముని రచితమగు నీ సంహితము అన్వర్థమై విశిష్టతను కల్గియున్నది. (సశేషము)

శుభశ్రీ కళ్యాణవేదిక

ఇండియాలో డాక్టరేట్ చేసి, Molecular Biologyలో gold medal సంపాదించి, ప్రస్తుతము అమెరికాలో Post Doctorate చేయుచున్న 170 సెం.మీ.ల ఎత్తు, మంచి అలవాట్లు, క్రమశిక్షణ కలిగిన అందమైన 33 సం॥ల కాశ్యపస వరునికి, స్నుర్రద్రూపి, అందమైన, అమెరికాలో ఏదైనా ఉద్యోగము చేయుటకుఅర్హతలు కల్గిన వధువు కావలెను.

చిరునామా : **S.V. RAMA SARMA**
F3 – Telecom Quarters, College Road
AMALAPURAM – 533 201, East Godavary Dist. (A.P.)
Phone Nos : Office (08856) 22000, Residence (08856) 23233

ఖగోళ శాస్త్ర విజ్ఞానము

కార్యదర్శి , శ్రీ వైఖానస సిద్ధాంత వివర్ధినీ సభ

వేదములు, శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రము, శ్రీ వైఖానస కల్పసూత్రము, ధర్మశాస్త్రములు యివన్నియూ యజ్ఞముల కాలము, దేవాలయ నిర్మాణ, ప్రతిష్ఠ, ఉత్సవాది కాలములను, అష్టాదశ శారీరక కర్మలు చేయవలసిన కాలములను విశదీకరించుచున్నవి. ఆ యా కాలములలో, ఆ యా శుభముహూర్తములలో ఆయా కార్యములు నిర్వహించిన శ్రేయస్సు కలుగునవి శాస్త్రములు చెప్పుచున్నవి.

వైఖానసులుగా యున్నవారు వైదికాచారములను పాటించుచున్నారు. వారికి ఏ యే కాలమందే యే కార్యములు చేయవలయునో తెలియపరచుటకు నూతన వ్యాసములను పత్రికలలో ప్రవేశపెట్టదలచుకున్నాము.

వేదాంగ జ్యోతిష ప్రాధాన్యమును గురించి "లగధుడు" అను మహర్షి ఇట్లు చెప్పెను.

వేదాహి యజ్ఞార్థ మభి ప్రవృత్తాః కాలానుపూర్వా విహితాశ్చయజ్ఞాః

తస్మాదిదం కాల విధానశాస్త్రం యోజ్యోతిషం వేద, సవేద యజ్ఞాన్॥

వేదములు యజ్ఞములను విధించుచున్నవి. ఆ యజ్ఞములు తత్తత్కాలములందు చేయతగియున్నవి. అట్టి కాలవిధాన శాస్త్రమే జ్యోతిషము.

జ్యోతిషము వేద పురుషునకు నేత్రము వంటిదని ఋషులు వక్కాణించి యున్నారు. ఛందస్సు, కల్పము, జ్యోతిషము, నిరుక్తము. శిక్ష, వ్యాకరణము అను ఆరును వేదాంగములు. వీనిలో జ్యోతిషము "జ్యోతిషా మయనం చక్షు" అన్నారు.

ఈ జ్యోతిష శాస్త్రమును మూడు భాగములుగా విభజించియున్నారు. అవి :

1) సిద్ధాంతము

2) ముహూర్త భాగము

3) జ్యోతిష భాగము

సిద్ధాంత భాగములో ఖగోళశాస్త్ర విజ్ఞానము, గణితము యుండును. ఈ ఖగోళశాస్త్ర విజ్ఞానము సనాతనమైనది. అనగా ఋషులు, సిద్ధాంతకారులు అనగా సూర్య సిద్ధాంతాది గ్రంథకారులు చెప్పినది. ఈ ఖగోళమునకు ఆధునికముగా పరిశోధనలు జరిపి వాటి వివరములు తెలుపునది ఆధునిక శాస్త్రము. ముహూర్తములు నిర్ణయించుటకు. జ్యోతిష ఫలములు చెప్పుటకూ సనాతన శాస్త్రమే పాటించవలెను.

లౌకిక విజ్ఞానము కొఱకు ఆధునిక శాస్త్రమును పరించవలయును.ఈ రెండునూ అపారమైనవి. సంపూర్ణ వివరములు తెలుపవలయునన్న బృహద్గ్రంధములు కాగలవు. సూక్ష్మముగా వాటిపై అవగాహన కలుగుటకు ప్రయత్నము చేయబడును. Ravi Astro Seva Kendra, Tirupati వారు ఈ ఖగోళశాస్త్ర విజ్ఞానముపై వ్యాసములు యిచ్చుటకు అంగీకరించినారు. అవి రాబోవు సంచికలలో ధారావాహికముగా ప్రచురించబడును.

రెండవది అయిన ముహూర్త భాగముపై యిదివరకు ఎన్నో గ్రంధములు ఎంతోమంది ప్రచురించియున్నారు. వాటిలో ఎన్నో విషయములు కలవు. ప్రస్తుతము పంచాంగ విషయ విజ్ఞానము, అష్టాదశ శారీరక కర్మల ముహూర్తములు, దేవాలయ కార్యక్రమముల యొక్క ముహూర్తములు శ్రీ వైఖానస శాస్త్రోక్త రీత్యా ఎంతవరకు అవసరమో అంతవరకు పత్రికలో ప్రచురించ వలయునని సంకల్పము. యివి వైఖానసులకు, అర్చకులకు కరదీపికవలె ఉపయోగపడగలవు.

గణిత భాగములో ఎన్నో భేదములు కలవు. కొందఱు దృగ్గణితమును, కొందఱు సూర్య సిద్ధాంతమును, వాక్య పద్ధతి, ఆర్యభట్టీయము, గ్రహలాఘవములను వగైరాలను పాటించెదరు. అంతేకాక శాయన (Tropical), నిరయణ (Sideral) పద్ధతులు అందులో అయనాంశలలో విభేదాలు, భూకేంద్రీయ (Geo-centric) సూర్యకేంద్రీయ (Helio centric) గణితములు, సౌరమాన చాంద్రమానములు మొదలగు భేదములతో గణితము మరియు పంచాంగములు, (Ephemeries) ఎన్నో భాషలలో వచ్చుచున్నవి. వాటిని గురించి వివరించుట గాని, విమర్శించుట గాని ప్రస్తుతాంశము కాదు. అది పండితులకు, పరిశోధకులకు కూడ అంతుబట్టని సమస్య.

ఆ యా ప్రాంతములలో సూర్యోదయ, సూర్యాస్తమయములు మరియు లగ్న ప్రమాణములు మారుచుండును. గనుక వారి వారి ప్రాంతములను బట్టియు, ఆచారములను బట్టియు, అలవాటును బట్టియు ఆ యా పంచాంగములను చూచుకొని శుభముహూర్తములను నిశ్చయించుకొనవలెను.

అన్ని దేశములలోనూ పంచాంగములు (వేఱ్వేఱు నామములతో) కలవు. వాటిని చూచి మంచి చెడులు తెలుసుకొనుట, జ్యోతిషము (astrology) చెప్పుట ఈనాటికీ కలదు. నవగ్రహములు, యిరవైఏడు నక్షత్రములు, ద్వాదశ రాసులనే అందరూ పాటించెదరు. నూతనముగా Uranus, Neptune, Pluto గ్రహములను వారు చేర్చుచున్నారు. వాటి ఫలితములపై పరిశోధనలు జరుగుచున్నవి. గ్రహములు, నక్షత్రముల గురించియూ, పరిశోధనలు జరుగుచున్నవి. గ్రహములు, నక్షత్రముల గురించియూ, శుభముహూర్తముల గురించియూ వ్యాసములు ప్రచురించవలెనని సంకల్పము.

వికసన కొంబూలములు

★ శ్రీమాన్ మాధవగిరి నరహరిగారి పుత్రుడు చిరంజీవి శ్రావణకుమార్‌కు ది. 9-8-97 న ఉపనయనము జరిగిన సందర్భముగా యాజ్ఞికులు శ్రీమాన్ రొంపిచర్ల బదరీ నారాయణాచార్యులు గారి ద్వారా వికసన తాంబూలము రు. 60 లు సమర్పించిరి.

★ ప్రకాశంజిల్లా ఈదుమూడి వాస్తవ్యులు డా॥ నారాయణం సత్యనారాయణా చార్యులు గారు వీరి కుమారుడు డా॥ నారాయణం కృష్ణ కిషోర్‌బాబుగార్లచే నిర్మించబడిన "శ్రీకృష్ణసాయి క్లినిక్" ను ది. 26-8-97 న డా॥ గంజాం శ్రీనివాసమూర్తి M.B.B.S. బంగోలువారిచే ప్రారంభింపబడిన సందర్భంగా వికసన తాంబూలం రు. 60/- లు సమర్పించిరి.

★ కృష్ణాజిల్లా గుడివాడ వాస్తవ్యులు శ్రీమాన్ గుడిపూడి శేషశయనభట్టర్ - ప్రభావతి దంపతుల కుమారుడు చి॥ సాయికృష్ణ ఫణితేజ, అక్షరాభ్యాసమును మరియు వీరి పుత్రిక చి॥ లక్ష్మీగాయత్రి అన్నప్రాశనమును ది. 19-10-97 న తిరుమలలో జరిపిన సందర్భముగా వికసన తాంబూలం రు. 60/- లు సమర్పించిరి.

★ గుంటూరుజిల్లా పొన్నూరు వాస్తవ్యులు శ్రీమాన్ నారాయణం కళ్యాణ సుందర్ శ్రీమతి వాణి దంపతుల సీమంత పుత్రిక చి॥ శ్రీ గంధస్వరాజ్‌కు ది 20-10-97న తిరుమలలో పుట్టు వెంట్రుకలు సమర్పించిన సందర్భంగా మేనమామ శ్రీమాన్ ధీవి కృష్ణకిషోర్ (అర్చక-శ్రీ వేంకటేశ్వరాలయం-మారిషస్) వారు వికసన తాంబూలము రు. 58/- లు సమర్పించిరి.

★ కృష్ణాజిల్లా మైలవరం గ్రామములో వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ది. 25-10-97 న ఉదయం నుంచి పంచామృత స్నపన, అలంకారము, లక్షతులసి పూజ, శాంతిహోమం శాంతి కళ్యాణములు శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు (ద్వారకా తిరుమల), వారి ఆధ్వర్యములో 25 మంది ఋత్విజులతోజరుపబడినది. ఈ సందర్భముగా ఆలయ అర్చకులు శ్రీమాన్ శ్రీ భాష్యం శ్రీనివాస దీక్షితులుగారు వికసన తాంబూలముగా రు. 58/- లు సమర్పించిరి.

★ బెంగుళూరు, బసవన్న గుడి - శ్రీ కెరంజి ఆంజనేయస్వామివారి ఆలయంలో ది 7-11-97 న శ్రీ అత్రి మహర్షి తిరునక్షత్రము, శ్రీరాములవారి ఉత్సవములను స్థానిక వైఖానస సంఘము ద్వారా జయప్రదముగా జరిపించిన అర్చకులు శ్రీమాన్ అర్చకం లక్ష్మీనారాయణాచార్యులు వారు వికసన తాంబూలము రు. 50/- సమర్పించిరి.

★ గుంటూరు జిల్లా పొన్నూరు వాస్తవ్యులు పౌరాణిక శిరోమణి శ్రీమాన్ నారాయణం వేంకట రామాచార్యులు వారు ది. 7-11-97న తిరుమలలో T.T.D. వారిచే శ్రీ అత్రిమహర్షి తిరునక్షత్రము జరిపిన సందర్భముగా శ్రీవారి ఆస్థాన మండపములో పండిత సత్కారము జరిపిన సందర్భములో శ్రీ వేంకట రామాచార్యులవారు సమర్పించిన వికసన తాంబూలం రు. 58/- లు.

అత్రిమహర్షి తిరునక్షత్రము

తిరుమలలో

తిరుమల తిరుపతిదేవస్థానము వారు శ్రీ ఆళ్వారు ప్రాజెక్ట్ క్రిందచేయు కార్యక్రమముగా కార్తీకమాస శ్రవణనక్షత్రము నాడు అనగా 7-11-97 వ తేదీన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆస్థాన మంటపమునందు ప్రత్యేకముగా అత్రి మహర్షి యొక్క తిరు నక్షత్రము జరిపి ఉపన్యాసము లందించినారు.

సాయంత్రం 6 గం॥లకు శ్రీ వరాహస్వామివారి ఆలయము నుంచి వేదపఠనముతో వచ్చిన పుష్పమాలలతో అత్రి మహర్షి వారి చిత్రపటమును అలంకరించిరి. వేద, ఆగమ పాఠశాల విద్యార్థులు అధ్యాపకుల వేదపఠనము, పారమాత్మికోపనిషత్ పఠనములతో అత్రి మహర్షి పూజాది కార్యక్రమములు జరిగి లడ్లు, పండ్లు నివేదన కాబడినవి.

సభను స్వాగతోపన్యాసముతో అష్టావధాని శ్రీ మేడసాని మోహన్‌గారు ప్రారంభించిరి. శ్రీ డి. విఖనసాచార్యులుగారు ముఖ్య అతిథిగాను, శ్రీ మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యులుగారు అధ్యక్షులుగాను వుండిరి. శ్రీ N.V. రామాచార్యులుగారు, శ్రీ H.కేశవాచార్‌గారు, శ్రీ N.A. శ్రీనివాసాచార్యులుగారు అత్రిమహర్షిని గురించియూ, వైఖానసము, అర్చనా విధానములపై ఉపన్యసించిరి.

× × ×

విజయవాడ - శ్రీ వేంకటేశ్వర పురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రతిష్టింపబడిన శ్రీఅత్రిమహర్షికి ఈశ్వర, కార్తీకశుద్ధ సప్తమి, శ్రవణా నక్షత్రంనకు సరియగు ది. 7-11-97 శుక్రవారం రోజున ఉదయం తిరుమంజనం అలంకారం జరిపి,. వర్షవర్ధన హోమం జరిగిన తరువాత ఆస్థానములో వేంచేపుచేసి, శ్రీ అత్రి మహర్షికి అర్చన, ఆరాధన, నీరాజన మంత్రపుష్పము జరిపించబడినవి. శ్రీ వైఖానస మహామండలివారి ఆధ్వర్యములో శ్రీమాన్ వేదాంతం రామకృష్ణమాచార్యులు, శ్రీ దీవి శ్రీనివాసకృష్ణ , దీవి కోదండరామాచార్యులు, శ్రీ అగ్నిహోత్రం రంగాచార్యులు, శ్రీ అగ్నిహోత్రం చక్రధరాచార్యులు పాల్గొనిరి. శ్రీ వేదాంతం శ్రీ రామాంజనేయాచార్యులు, శ్రీ బృందావనం సత్యనారాయణా చార్యులు, శ్రీ పెద్దింటి రామచంద్రప్రసాద్, శ్రీ పరాశరంశ్రీనివాసాచార్యులు ఉభయదాతలుగా వున్నారు. స్థానిక అర్చకులు దేవాలయమునకు వచ్చిన భక్తులకు నేడు అత్రి మహర్షి జయంతియని తెలియజేయుచూ తీర్థ ప్రసాదములు వినియోగపరచిరి.

× × ×

గుంటూరు జిల్లా రేపల్లెలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శ్రీ అత్రిమహర్షి తిరునక్షత్రము ది. 7-11-97 న జరిపించినారు. శ్రీ వైఖానస పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ N.V.భట్టాచార్యులుగారి అధ్యక్షతన ఉదయం శ్రీ స్వామివారికి పూజా కార్య క్రమము జరిపించినారు. సాయంత్రం జరిగిన సభకు శ్రీ డాక్టర్ N.L.నృసింహాచార్యులుగారు అధ్యక్షత వహించగా శ్రీమాన్ నల్లూరు మాధవాచార్యులుగారు అత్రి మహర్షి గురించి గురు

పరంపరను గురించి, వారి రచనలను గురించి విపులంగా ప్రస్తావిస్తూ శ్రీ విఖనస మహర్షి శిష్యులు నలుగురి జయంతులను వైఖానసులందరు విధిగా జరిపించాలని ఉద్బోధించారు.

× × ×

విజయవాడ, బ్రాహ్మణవీధిలోని శ్రీ నగరాల సీతారామ స్వామివారి ఆలయంలో శ్రీ అత్రి మహర్షులవారి జయంతి ఉత్సవము జరిగినది. సన్నిధిలో ఆగమ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులు శ్రీమాన్ దీవి విఖనసాచార్యులు గారు శ్రీ వైఖానస పత్రికలో ప్రచురిత తిరునక్షత్రములకు సంబంధించిన వ్యాసమును చదివి ఉత్సాహముతో శ్రీ అత్రి మహర్షి తిరు నక్షత్రమును శ్రద్ధాసక్తులలో జరిపినారు. శ్రీ అత్రి మహర్షికి అలంకరణ చేసి, విశేష ఆరాధన జరిపి అనంతరం చతుర్వేద కల్పసూత్ర, పారమాత్మికోపనిషత్‌లను పారాయణ చేసి తీర్థప్రసాద వినియోగములు జరిపించినారు.

నగరాల సీతారామస్వామి ఆలయార్చకులు శ్రీ పరాశరం శ్రీనివాసాచార్యులువారి కార్యక్రమము నిర్వహించిరి.

× × ×

విజయవాడ, బ్రాహ్మణ వీధిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ది 7-11-97 శుక్రవారం రోజున స్వామివారికి పంచామృత స్నపనము జరిగినది. శ్రీ అత్రి మహర్షులవారి తిరునక్షత్రం కార్తీక మాసంలో వచ్చు శ్రవణ నక్షత్రముగాన శ్రీ అత్రి మహర్షులవారికి పంచామృత స్నపనము విశేష ఆరాధనము, చతుర్వేద, ఉపనిషత్ పారాయణాదులు జరిగినవి. హారతి, తీర్థప్రసాద వినియోగము జరిగినది. ఆలయ అర్చక పరిచారకులు పి. మురళీకృష్ణమాచార్యులు, పి. శ్రీరామచంద్రమూర్తి ఈ కార్యక్రమములు నిర్వహించిరి.

× × ×

హసన్‌పర్తి శ్రీ ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామివారి సన్నిధియందు, ది 7-11-97 న ఉత్తర తెలంగాణా వైఖానస మహామండలివారి ఆధ్వర్యంలో శ్రీ అత్రి మహర్షి తిరునక్షత్రమును జయప్రదముగా నిర్వహించినారు.

× × ×

బెంగుళూరులోని కొరంజి ఆంజనేయస్వామి వారి సన్నిధిలో వేంచేసియున్న శ్రీ విఖనసాచార్యులవారి వర్ష వర్ధంతి, కార్తీక శుద్ధ సప్తమి శుక్రవారంరోజున స్థానిక వైఖానస సంఘమువారిచేత జరుపబడినది. ఉదయం సుప్రభాత సేవ, శ్రీరాములవారికి, శ్రీ ఆంజనేయ స్వామికి, శ్రీ విఖనసాచార్య స్వామికి, స్నపన తిరుమంజనము, అలంకారము, ఆరాధన, హారతి అనంతరం శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవము, ఆస్థాన సేవ, హారతి, తీర్థప్రసాద వినియోగానంతరం తదియారాధన జరుపబడినట్లు స్థానిక అర్చకులు శ్రీమాన్ లక్ష్మీనారాయణచార్యులుగారు తెలియజేశారు.

× × ×

డా॥ P.S.రామాచార్యులు, పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లావారు 7-11-97న అత్రిమహర్షి తిరునక్షత్రము శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో జరిపిరి.

వార్తలు : "తెలంగాణా అర్చక శంఖారావం"

తెలంగాణా అర్చక సంఘం, ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల ఆధ్వర్యంలో అక్టోబరు 15 వ తేదీ బుధవారం స్థానిక రామాలయంలో తెలంగాణా స్థాయిలో "అర్చక శంఖారావం" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైద్రాబాదులో వరంగల్, నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు తదితర తెలంగాణా జిల్లాలతో పాటుగా క్రిష్ణా, గుంటూరు జిల్లాల అర్చకులు దాదాపు ఆరు వందలమంది ఈ శంఖారావం కార్యక్రమానికి ఎంతో ఉత్సాముగా హాజరు అయ్యారు. వీరికి సిటీ అర్చక సంఘాలవారు, చక్కటి ఆతిథ్యం ఇచ్చినారు. శ్రీ వైఖానస యూత్ ఫోరం ఖమ్మం శాఖవారు కూడా పాల్గొనిరి.

సాయంత్రం 3 గంటలకు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు దాములూరి శంభులింగేశ్వర శర్మ ఆధ్వర్యములో అర్చక ప్రతినిధులతో ముఖ్య అతిథులతోను "అర్చక రథం"పై పట్టణ వీధులలో బాణాసంచా శబ్దాలలో మంగళ వాయిద్యాల మధ్య అర్చకుల ఐక్యతను ప్రతిబింబిస్తూ, ర్యాలీ జరిగింది. తర్వాత రామాలయంలో జరిగిన బహిరంగ సభకు జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి, శంఖారావం కన్వీనరు నరహరి నరసింహాచార్యులు ముఖ్య అతిథులను వేదికమీదకు ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కన్వీనరు "శంఖారావం" ఏర్పాటు చేసిన పరిస్థితి వివరించారు. తరువాత రాష్ట్ర అర్చక కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్. సుబ్రమణ్య శర్మ (తెనాలి) ప్రసంగిస్తూ, తరతరాలు దేవాలయ వృత్తిని నమ్ముకుని జీవనం వెళ్ళదీస్తూన్న అర్చకుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబిస్తూన్నదని దానికి సమాధానంగా తిరుగుబాటే శరణ్యం అని, అందుకు అర్చక శంఖారావ వేదిక కావాలని హర్షధ్వానాల మధ్య తెలియజేశారు. తరువాత ప్రొఫెసర్ యం. వి. సౌందర్యరాజన్ ప్రసంగిస్తూ, అర్చకలోకం తన హక్కుల కోసం పోరాటానికి సిద్ధంగా వున్నదని ఈ సమర శంఖారావం పూరించిన నాటినుండి వేదిక తెలంగాణా కావటం ఎంతో సంతోషంగా వున్నదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం జాప్యం చేయటం శోచనీయమని, దీనివలన అర్చకులు పలు బాధలకు గురి అవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వర్గీకరించిన విధంగా కాకుండా కొన్ని సవరణలతో నూతన దేవాలయ చట్టం వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తర తెలంగాణా వైఖానసమండలి సమావేశము

హసన్‌పర్తి శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామివారి దివ్య సన్నిధియందు 7-11-1997 రోజు ఉత్తర తెలంగాణా శ్రీ వైఖానస మండలి శాఖ హసన్‌పర్తి, వరంగల్‌లో శ్రీ అత్రి మహర్షి తిరునక్షత్రమును జరుపుకొని, తదుపరి జరిగిన సమావేశములో ఈ క్రిందివారిని నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగి కార్యక్రమము విజయవంతముగా ముగిసినది.

గౌరవాధ్యక్షులు : డా ॥ D. V. రాధాకృష్ణగారు , ఉపాధ్యక్షులు : శ్రీ V. K. రామ్‌శర్మగారు, కార్యదర్శి : శ్రీ వేదాంతం నరసింహాచార్యులుగారు, సహాయకార్యదర్శి : డా॥ వేదాంతం పార్థసారధిగారు, ప్రచార కార్యదర్శి : శ్రీ వేదాంతం పార్థసారధిగారు మరి పదిమంది సభ్యులుగా ఎన్నుకొనిరి.

కమిషనరువారి కార్యాలయము, దేవాదాయ ధర్మాదాయ శాఖ (పరిపాలన శాఖ) ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

1997 డిశంబరు 13, 14 తేదీలలో ఆగమ (అర్చక) పరీక్షలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే నిర్వహించబడుచున్నవి. ఈ పరీక్షలు వ్రాయగోరు అభ్యర్థుల కొరకై 36 (ముప్పది ఆరు) సెంటర్లు అనగా పరీక్షా కేంద్రములు ఏర్పాటు చేయబడినవి. అదనపు కమిషనరు (అర్చక) పరీక్షలకు కంట్రోలరుగా వ్యవహరించెదరు.

అభ్యర్థుల కొరకు పై పరీక్షా దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరు తేది 30-10-1997 నుండి 10-11-97 వరకు పొడిగించబడినది. 10-11-97 సాయంకాలము 5-00 గంటల తరువాత వచ్చిన పరీక్ష దరఖాస్తులు స్వీకరించబడవు.

ఈ పరీక్షలు సమర్థవంతముగా నిర్వహించుటకై అన్ని ఏర్పాట్లు చేయబడుచున్నవి. పరీక్షలలో కాపీలు చేయుట మొదలగు అవకతవక వ్యవహారములు జరుగకుండా చూచుటకై గట్టి నిఘా ఏర్పాట్లు గూడ చేయబడుచున్నవి. ఈ పరీక్షలకు హాజరు కాదలచిన అభ్యర్థుల నుండి వచ్చిన స్పందన అనూహ్యము.

ఈ పరీక్షలు నిర్వహించుటలో ముఖ్యోద్దేశము ప్రాచీన సాంప్రదాయమును కాపాడుట మరియు అభ్యర్థుల విద్యను ఈ పరీక్షల ద్వారా ప్రోత్సహించుటకు మాత్రమే యని ఈ పత్రిక ప్రకటనద్వారా తెలియజేస్తున్నాము. **అభ్యర్థులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనచో, అర్చక ఉద్యోగములు వెంటనే దొరుకుతాయన్న అపోహ కలిగినట్లుగా తెలియవచ్చింది. కావున అర్చక పరీక్షలు వ్రాయగోరే వారికి మనవి చేయుట ఏమనగా ఈ పరీక్షలు కేవలం విద్యార్థతలు కల్పించుట కొరకై నిర్వహించబడుచున్నవి. ఈ పరీక్షలు ఉద్యోగము ప్రవేశమునకు మాత్రం కాదని యావన్మంది అభ్యర్థులు గమనింపగోరుచున్నాము.**

సం॥ ఎ. వెంగప్ప, కమిషనరు

విఖనస కొంబూలములు

★ హైదరాబాదు - బోడబండ వాస్తవ్యులు శ్రీమాన్ అగ్నిహోత్రం వెంకటాచార్యులుగారు ది. 8-11-97 న సకుటుంబముగా తిరుమల యాత్ర జరిపిన సందర్భంగా విఖనస తాంబూలం రు. 101/- సమర్పించినారు.

★ గుంటూరు జిల్లా సొలస వాస్తవ్యులు శ్రీమాన్ పర్చూరు విజయసారథి కృష్ణమాచార్యులు, పర్చూరు రామకృష్ణమాచార్యులుగార్లు వారి తల్లిగారైన పర్చూరి జానకమ్మగారి పరమపదోత్సవము ది. 31-10-97 న జరిపించిన సందర్భముగా 'ఆగమ ప్రవర' పరాశరం భోగ శ్రీనివాస మారుతీ వరప్రసాద్‌గారి ద్వారా విఖనస తాంబూలం రు. 60/- లు సమర్పించిరి.

భాగవత పద్యగాధావళి

దశావతారములు

(8) శ్రీ కృష్ణావతారము

(గత సంచిక తరువాయి)

రచన:

శ్రీ కాలనాధభట్ల వీరభద్రశాస్త్రి

శుభముహూర్త మొకటి జూసి కృష్ణ బలరా
ములకు పనయనంబు సలుప, పిదప
సకల శాస్త్రములను సాందీపు మునియొద్ద
నేర్చుకొనిరి ఎంతొ నేర్చుతోడ 579



అటసుధాముడనెడివటువు మిత్రుడు గాగ
నీడవోలె అతని విడవకుండ
చదువు సంధ్యలందు సర్వవేళలయందు
గురుకులమున మైత్రి నెరపినారు 580

విద్యపూర్తిగాగ, వినయముతో గురు
దక్షిణ అడుగుమన, తనసుతుండు
కడలిమునిగె వాని గని తెమ్మనమని
గురువుకోరె అమిత కూర్మితోడ 581

అన్నదమ్ములంత ఆసంద్రమంతయు
వెతకి, కడకుయముని చెంతయున్న
వైనమెరిగి, అటకు జని, గురుపుత్రుని
తెచ్చి వారు గురువుకిచ్చినారు 582

శంఖమొకటి గాంచె సాగరమున హరి
పంచజనుని యుదర భాగమందు
వానిని రణమందు వధియించి గ్రహియించె
పాంచజన్యమనుచు బరిగెనదియె 583

రాజు మగధపురి జరాసంధుడతని సు
తలగు అస్తి ప్రాస్తి ఎలమికంస
పత్నులు, పతి మరణ వార్త తండ్రి కెరుక
పరచ, కుపితుడయ్యె వ్యధనుజెందె 584

పెద్ద సేనతోడ వెంటనే మధురను
ముట్టడించె హరిని మట్టుబెట్ట;
అన్నదమ్ములతని నవలీల గెల్చిరి
పారిపోయె మగధ పాలకుండు 585

కక్షతీరనట్టి కతనాన పలుమార్లు
దండయాత్ర సల్పి ఓడిపోయె
కడకు తలచెతాను కాలయవనుని సా
యమున హరిని గెలువనగునటంచు 586

కాలయవనునిదరి కలహభోజనుడేగి
మగధరాజుకు రణ మందు సాయ
మందజేయమనగ మధురపై దండెత్తె
అతని గెలువలేరు అవనినెవరు 587

కోట వదలి శౌరి వంటరిగా రాగ
అతని వెంట కాలయవనుడేగె
గుహనుచేరెను ముచికుందుని హరియంచు
తలచి పౌరుషమున తన్నెనతని 588

మున్ను అమర విభుడు ముచికుందునకు వర
మిచ్చె అతని నిద్ర మేలుకొలుపు
నట్టి వారు భస్మ మవగ; కాలయవను
డట్లె కాలిబూడిదయ్యె నిపుడు 589

రణము సలుపుగా జరాసంధుడెంచెను
ప్రజలకతని బాధవదలజేయ
పశ్చిమాద్రి నొక్క పట్టణం కట్టించె
మధుర జనుల నటకు మార్చెశౌరి 590

బహుబలయుతుడైన బలరాము దేవుకు
రేవతియను కన్య రైవత సుత
తో వివాహమయ్యె తొల్లి బ్రహ్మవరాన
ఈడుజోడు కుదిరె వేడుకలర 591

విభుడు కుండినపురి భీష్మకుడాతని
పుత్రి రుక్మిణియను పుణ్యశీల
లక్ష్మి యంశజ, అను రాగమొందెను హరి
యందు, అతని పెండ్లియాడనెంచె 592

చేది దేశ రాజు శిశుపాలునకు చెల్లి
నిచ్చి పెళ్ళిచేయ నిశ్చయించె
ఆమెయన్న రుక్మి, అచ్యుతునకు లేఖ
నంపె రుక్మిణి తననాదుకొనగ 593

గౌరిదేవళంబు కడకువచ్చెను శౌరి,
లోన కరుగుదెంచు రుక్మిణతని
రథమునెక్కగాను రయముగా ద్వారక
నగరివైపు మరలె నంద సుతుడు 594

దారినడ్డగించువారితో పోరాడి
గెలిచె, మరియు రుక్మి తలను గొరిగి
వదలె, బావయనెడి భావాన దయదల్చి
నగరుచేరె శౌరి నాతి తోడ 595

ప్రతి దినంబెనిమిది బారువుల కనక
మిచ్చుమణిని సూర్యుడిచ్చె సత్ర
జిత్తునకదిఱేని చెంతయుండుట రాజ్య
మునకు మేలుకలుగుగనియె శౌరి 596

మణిని నీయనంచు మరలె సత్రాజిత్తు
అతని తమ్ముడడవి కరుగువేళ
దానిని ధరియించి జనగ, సింగమతని
జంప, దాని నెలుగు జంపివేసె 597

డు జాంబవంతుడామణిజేకొని
లొ జాంబవతికి కూర్మితోడ
; సత్రజిత్తునిందించె హరి తమ్ము
తమార్చెనంచు నెపమువేసె 598

వబావు కొనగ నీలమేఘశ్యాము
దికేగి దాని జాడనరసి
చె జాంబవంతు నెలమిపోరున, పొందె
ని జాంబవతిని, మరలె పురికి 599

మొందెనెంతొ సత్రాజితుండును
్రుతెలసికొనియె, తనయ సత్య
నిచ్చి పరిణయమొనరించె హరితొ
ని కూడ యిచ్చె మాధవునకు 600

పంచ పాండవులును వసుదేవ సోదరి
కుంతి పుత్రులగుట కూర్మి తోడ
వారి మేలు నెపుడు వాంఛించు కృష్ణుడు
చనెను వారినిగన సంతసమున 601

కలికి సూర్య తనయ కాళింది నొకనాడు
యమున తీరమందు యదువిభుండు
గాంచె, ఆమెకోర, కళ్యాణమాడెను
ద్వారకకు వెడలెను తరుణితోడ 602

రమణి మిత్ర వింద లావణ్యవతికి స్వ
యంవరంబు చేయు యత్నమందు
రాజులరయుచుండ రాక్షస పద్ధతి
పెండ్లియాడె శౌరిపేర్మితోడ 603

సప్త వృషభములను చాతుర్యమొప్పార
అట్టెపట్టి త్రాటకట్టివేసి
నాగ్నజితిని కృష్ణుడగ్నిసాక్షిగ పెండ్లి
యాడె కోసలమున వేడుకలర 604

భద్ర, లక్షణలకు పాణిగ్రహణమయ్యె
శేషశయను తోడ చిత్తమలర
అష్టభార్యలకత డానందరూపుడు
ప్రీతిపాత్రుడరయ ప్రేమమూర్తి 605

మున్ము మన్మదుండు ముక్కంటికోపాన
బూడిదయ్యెను, రతిబోరుమనగ
భవుడనుగ్రహించె ప్రద్యుమ్నుడను పేర
పుట్టు రుక్మిణికిని పుత్రుడుగను 606

రతి ముదంబు నొంది పతియట్లు జన్మించ
కాని అతని వలన తనకు చావు
సంభవించునంచు శంభరాసురుడెంచి
అపహరించె పురిటి పాపనంత 607

కడలిలోన వాని పడవేసి పోయెను
చేపయొకటి మ్రింగె పాపని, అది
జాలరులకు చిక్కె వలలోన, వారుశం
బరునకీయ అతడు పండమనియె 608

నారదుడది తెలుపగా రతి వెంటనే
శంబరాసుని పరిచారికయ్యె
చేపనామెకోసి లోపలి శిశువును
చూచి గోప్యముగను పెంచెనామె 609

నేర్చెమాయలెన్నో, నిపుణునిగా చేసె
అన్ని విద్యలందు ఆరితేరి
పెద్దవాడుగాను పెరిగిన పిమ్మట
అతని పూర్వగాథ ఆమె తెలిపె 610

రణమునందు శంబరాసుని వధియించి
రతియువెంటరాగ రయముగాను
కృష్ణుడున్నచోట కేగుదెంచెను, తల్లి
తండ్రులకును కడు ముదంబుకల్గె 611

నరకుడొకయసురుడు ధరణికి హరివల్ల
జననమొందె అసుర సంధ్యవేళ,
ధరణివరము కోర తల్లి చేతను తక్క
చావు రాదటంచు శౌరి తెలిపె 612

పడతులచెరబట్టి ప్రాగ్జ్యోతిషపురాన
యుంచె, సాధుజనులనోపలేని
యిడుము లొనరజేసె, యివ్విధినరకుని
ఆగడములు తెలుప నలవికాదు 613

నరకు డిడెడి బాధ భరియింప లేనట్టి
ఆర్తజనులు చనిరి హరినికలసి
గోడుతెల్పి కావవేడుకొనగ కృష్ణు
డభయమిచ్చి పయనమయ్యె నపుడు 614

సత్యభామకూడ శౌరితోనేగెను
యుద్ధమందు నరకునొవ్వజేసి
బాణమేసిజంపె, భళిర దీపావళి
పండుగగ జరిపిరి ప్రజలు జగతి 615



చెరను మ్రగ్గుచున్న పదహారు వేలవ
నితలను విడిపించె నీరజాక్షు
డామురారి, వారి ప్రేమ కలరిపెండ్లి
యాడెనతివలహరి అద్భుతముగ 616

నరకు డపహరించిన అదితి కుండన
ములను ఆమెకు హరి ముదము తోడ
తిరిగియిచ్చె; అమరపురిలోనపారిజా
తమును జూచి సత్యతమకమొందె 617

దివ్య వృక్షమామె తెమ్మని కోరగ
దాని పెరికి గరుడుపైన యుంచె
అడ్డువచ్చినట్టి అమరవీరుల శౌరి
గెలిచి నిజపురిజనె నెలతతోడ 618

(సశేషం)

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర పౌషశుద్ధ తదియ లగాయి మాఘశుద్ధ చవితి వరకు వ్యవహారములను మహాపాతలు వర్ణములలో విడువవలయును.

1998 జనవరి JANUARY

దుర్ముహూర్త ప్రమాణము
1 తారీఖు నుండి.. 11 తారీఖు వరకు 44 ని.
11 తారీఖు లగా.. 31 తారీఖు వరకు 45 ని.

బ్రహ్మశ్రీ పెదపల్లి చిలకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి గార్లచే గుణించబడినది.

SUN ఆది	సూ.ఉ. - సూ.అ.	MON సోమ	TUE మంగళ	WED బుధ	THU గురు	FRI శుక్ర	SAT శని
పా.దు. 4-11ల రా. కా. సా. 4-30ల 6-00కు	1 - 6-34 - 5-38 8 - 6-36 - 5-43 16 - 6-38 - 5-48 24 - 6-37 - 5-52	పండుగలు 1 ఆంగ్ల సంవత్సరాది 8 వైష్ణవ-స్మార్కోటి ఏకాదశి ఉదయాస్త సుఖర ప్రారంభం 10 శని త్రయోదశి 11 శుక్ర మౌఢ్యప్రారంభం తూల పరీక్ష 13 భోగి 14 మకర సంక్రాంతి పుణ్య 15 కనుమ 16 ముక్కనుమ, బొమ్మల కొలువు ప్రారంభం 19 శుక్ర మౌఢ్యత్యాగం 26 గణతంత్ర-రిపబ్లిక్ 30 రంజాన్ వార్తలు : 10 ఉత్తరాషాఢకార్తె తె. 4-14 23 శ్రవణ కార్తె తె. 6-37	4 షష్ఠి ప. 10-50 పూర్వాభాద్ర ప. 1-24 రా.వ.10-27ల 11-58కు	5 సప్తమి ప. 8-47 ఉత్తరాభాద్ర ప. 12-3 రా.వ.11-25ల 12-56కు	6 అష్టమి ఉ. 6-51 నవమి తె.5-1, రేవతి ప. 10-48, తె.ప 5-51ల	7 దశమి రా.3-20, ఆశ్వని ప.9-40 శేష 7-23కు సా.వ.6-52ల 8-24కు	8 ఏకాదశి రా. 1-49 భరణి ప. 8-41 రా.వ.8-17ల 9-50కు	9 ద్వాదశి రా.12-33 కృత్తిక ఉ. 7-53 రా.వ. 11-31ల 1-5కు	10 త్రయోదశి రా. 11-35 రోహిణి ఉ.7-20 ప.వ.12-53ల 2-28కు
11 చతుర్దశి రా. 11-0 మృగశిర ఉ. 7-6 ప.వ. 3-33ల 5-10కు	12 పూర్ణిమ రా. 10-54 ఆరుద్ర ఉ.7-17 సా.వ.7-37ల 9-16కు	13 బహుళ పాడ్యమి రా.11-20 పునర్వసు ఉ. 7-56 సా.వ.4-20ల 6-1కు	14 విదియ రా.12-21 పుష్యమి ప. 9-8 రా.వ.10-53ల 12-36కు	15 తదియ రా.1-58 ఆశ్లేష ప. 10-54 రా.వ.12-3ల 1-48కు	16 చవితి తె. 4-6 మఘ ప. 1-13 రా.వ. 10-8ల 11-55కు	17 పంచమి తె. 6-37 పూర్వఫల్గుణి ప. 3-58 రా.వ.12-5ల 1-53కు	18 షష్ఠి 24-00 ఉత్తర ఫల్గుణి సా. 7-1 తె.వ.4-31ల 6-19కు
19 సప్తమి ప. 9-19 హస్త రా.10-8 - వర్జ్యము లేదు.	20 అష్టమి ఉ.11-57, చిత్త రా. 1-4, ఉ.వ. 7-7ల 8-55కు, తిథి అష్టమి	21 నవమి ప. 2-16, స్వాతి రా.3-35, ఉ.వ.7-15ల 9-1కు శూన్యతిథి	22 దశమి సా.4-2, విశాఖ తె. 5-30, ప.వ.9-38ల 11-22కు తిథి నవమి	23 ఏకాదశి సా. 5-6 అనూరాధ 24-00 ప.వ.9-42ల 11-23కు	24 ద్వాదశి సా. 5-23 అనూరాధ ఉ. 6-41 ప.వ.12-23ల 2-13కు	25 త్రయోదశి సా. 4-53, జ్యేష్ఠ ఉ. 7-6, ప.వ 3-0ల 4-35కు తె.వ.5-13ల తిథి చ్యవతి	26 త్రయోదశి సా.3-39, మూల ఉ.6-48, పూర్వాషాఢ తె.5-51 శే.ప. 6-48ప, రా.వ.4-1ల్-33ప తిథి త్రయోదశి
27 చతుర్దశి ప. 1-49, ఉత్తరాషాఢ తె. 4-22, ప.వ 1-21ల 2-51కు తిథి చ్యుతం	28 అమావాస్య ప. 11-31, ధనిష్ఠ రా.2-32, ప.వ.8-4ల్-9-33ప తె.వ.6-11ల, తిథి పాడ్యమి	29 మాఘశుద్ధపాడ్యమి ప. 8-52 విదియ తె. 6-3, ధనిష్ఠ రా.12-27, శే.వ.7-39కు	30 తదియ రా.3-10, శతభిష రా.10-18 ఉ.వ. 7-0ల 8-27ప తె.వ. 4-8ల 5-36కు	31 చవితి రా. 12-21 పూర్వాభాద్ర రా. 8-11 తె.వ. 5-0ల 6-28కు			

FRI శుక్ర	SAT శని
ప. దు. 8-48 ల ఫు. దు. 12-29ల రా. కా. 9.10-30ల12-00కు	3 పంచమి ప. 12-56 శతభిష ప. 2-49, రా.వ. 8-50 ల10-20ప, తిథి షష్ఠి
2 చవితి ప. 3-4, ధనిష్ఠ సా. 4-16, రా.వ.11-2ల 12-32కు, తిథి చ్యవతం	9 ద్వాదశి రా.12-33 కృత్తిక ఉ. 7-53 రా.వ. 11-31ల 1-5కు
16 చవితి తె. 4-6 మఘ ప. 1-13 రా.వ. 10-8ల 11-55కు	23 దశమి సా. 5-6 అనూరాధ 24-00 ప.వ.9-42ల 11-23కు
30 చవితి రా.3-10, శతభిష రా.10-18 ఉ.వ. 7-0ల 8-27ప తె.వ. 4-8ల 5-36కు	

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ బహుధాన్య నామ సంవత్సర మార్గశిర శుద్ధ ద్వాదశి లగాయితు పౌషబహుళ త్రయోదశి వరకు వ్యవహారములకు మహాపాతలు వర్జ్యము వలె విడువవలయును.

1998 డిసెంబరు DECEMBER

దుర్ముహూర్త ప్రమాణము
1వ తారీఖు లగా.. 3వ తారీఖు వరకు 45ని.
4వ తారీఖు లగా.. 31వ తారీఖు వరకు 44ని.

బ్రహ్మశ్రీ పెడవల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి గార్లచే గుణించబడియె.

SUN **ఆది** సా.దు. 3-59 ల రా. కా. సా. 4-30ల 6-00కు	సూ.ఉ. -సూ.అ. 1 - 6-18 - 5-26 8 - 6-22 - 5-27 16 - 6-27 - 5-31 24 - 6-31 - 5-34 **పండుగలు** 1 హనుమద్వ్రతం శుక్రమౌఢ్యత్యాగం 3 దత్తాత్రేయ జయన్తి 16 ధనుస్సంక్రాన్తి పుణ్య కాలం	**6** తదియ ప. 12-05, పునర్వసు రా. 12-31, ప.వ. 1-10ల 2-41కు, తిథి చవితి	**13** దశమి సా. 5-1, హస్త ప.8-46, సా.వ. 5-46ల 7-34 కు, తిథి దశమి	**20** విదియ తె. 6-26 పూర్వాషాఢ రా. 1-49 ప.వ. 10-31ల 12-13కు	**27** నవమి రా. 1-18 రేవతి రా. 1-17 ప.వ. 1-59ల 3-29కు
MON **సోమ** ప. దు. 12-16 ల పు.దు 2-29ల రా.కా. 6.7-30ల 9-00కు		**7** చవితి ప. 10-27 పుష్యమి రా. 12-0 ప.వ. 8-21ల 9-55కు	**14** ఏకాదశి సా. 7-39 చిత్త ప. 11-48 సా.వ. 6-6ల 7-54కు	**21** తదియ 24-0 ఉత్తరాషాఢ రా. 2-59 ప.వ. 10-12ల 11-53కు	**28** దశమి రా. 10-49 అశ్విని రా. 11-29 సా.వ. 7-47ల 9-16కు
TUE **మంగళ** ప. దు. 8-32 ల రా. దు. 10-35 ల రా.కా. ప. 3-00ల 4-30కు	**1** ద్వాదశి ఉ. 7-39, త్రయోదశి తె. 4-7, అశ్విని ప. 2-51 ప.వ. 11-16ల 12-42కు రా.వ. 11-18ల12-42కు	**8** పంచమి ప. 9-39 ఆశ్లేష రా. 12-20 ప.వ. 12-59ల 2-36కు	**•15** ద్వాదశి రా. 10-11 స్వాతి ప. 2-48 రా.వ. 9-4ల 10-51కు	**22** తదియ ఉ. 7-0 శ్రవణం రా. 3-47 ఉ.వ. 7-8ల 8-47కు	**•29** ఏకాదశి రా. 8-1 భరణి రా. 9-23 ప.వ. 8-15ల 9-43కు
WED **బుధ** ప. దు. 11-29ల రా. కా. ప. 12-00ల 1-30కు	**• 2** చతుర్దశి రా. 12-27 భరణి ప. 11-59 రా.వ.10-31ల 11-55కు	**9** షష్ఠి ప. 9-44 మఘ రా. 1-30 ప.వ. 12-55ల 2-36కు	**16** త్రయోదశి రా. 12-31 విశాఖ సా. 5-38 రా.వ. 10-3ల 11-49కు	**23** చవితి ఉ. 7-9 ధనిష్ఠ తె. 4-10 ఉ.వ. 7-51ల 9-29కు	**30** ద్వాదశి సా. 5-1 కృత్తిక సా. 7-7 ప.వ. 8-15ల 9-42కు
THU **గురు** ప. దు. 10-1 ల పు. దు. 2-28 ల రా.కా. ప. 1-30ల 3-00కు	**○ 3** పూర్ణిమ రా. 8-49, కృత్తిక ప. 9-4, రోహిణి తె. 6-16 రా.వ. 11-12ల 12-37కు	**10** సప్తమి ప. 10-39 పూర్వఫల్గుణి రా. 3-24 ప.వ. 10-8ల 11-52కు	**17** చతుర్దశి రా. 2-32 అనూరాధ రా. 8-11 రా.వ. 2-18ల 4-3కు	**24** పంచమి ఉ. 6-54, షష్ఠి తె. 6-12, శతభిష తె. 4-8 ప.వ. 11-22ల 12-58కు	**31** త్రయోదశి ప. 1-59, రోహిణి సా. 4-47 ప.వ. 9-34ల 11-0కు, రా.వ. 9-52ల 11-19కు తిథి వ్యయం
FRI **శుక్ర** ప. దు. 8-32 ల పు. దు. 12-15ల రా.కా. ప.10-30ల12-00కు	**4** బహుళ పాడ్యమి సా. 5-26 మృగశిర రా. 3-47 ప.వ.11-17ల 12-43 కు	**11** అష్టమి ప. 12-18, ఉత్తర ఫల్గుణి తె. 5-54, ప.వ. 11-22ల 1-8కు, తిథి నవమి	**•18** అమావాస్య తె. 4-12 జ్యేష్ఠ రా. 10-25 పర్వ్యము లేదు	**25** సప్తమి తె. 5-2 పూర్వాభాద్ర రా. 3-38 ప.వ. 10-24ల 11-58కు	17 మాస శివరాత్రి 18 సర్వే అమావాస్య 21 రంజాన్ నెల ప్రారం॥ 22 ఉత్తరాయణ పుణ్య కాలం 25 క్రిష్టమస్ 29 సర్వముక్కోటి ఏకాదశి
SAT **శని** ఉ. దు. 7-49కు రా. కా. ప. 9-00ల 10-30కు	**5** విదియ ప. 2-28, ఆర్ద్ర రా. 1-49, ప.వ. 11-30ల 12-58కు, తిథి వ్యయం	**12** నవమి ప. 2-29, హస్త 24-0 ప.వ. 3-19ల 5-6కు శూన్యతిథి	**19** కృత్తికార్ధము తె. 5-31, మూల రా. 12-18, ఉ.వ. 7-2ల 8-46కు రా.వ.10-34ల12-18కు	**26** అష్టమి రా. 3-23 ఉత్తరాభాద్ర రా. 2-41 ప.వ. 12-52ల 2-24కు	కార్తెలు : 2 జ్యేష్ఠ కార్తె రా. 3-12 15 మూలకార్తె తె. 6-16 29 పూర్వాషాడ కార్తె ప. 8-26

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర మాఘశుద్ధ పంచమి లగాయతు ఫాల్గున శుద్ధ విదియ వరకు వ్యవహారమును మహా పాతలు వర్ణము వలె విడువవలెను.

1998 ఫిబ్రవరి FEBRUARY

దుర్ముహూర్త ప్రమాణము
1వ తారీఖు నుండి.. 4వ తారీఖు వరకు 45ని.
5వ తారీఖు నుండి.. 22వ తారీఖు వరకు 46 ని.
22వ తారీఖు నుండి.. 28వ తారీఖు వరకు 47ని.

బ్రహ్మశ్రీ పెదవల్లి చిదక్షిస్వరూపి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి గార్లచే గుణించబడియె.

SUN ఆది సా.దు. 4-26ల రా. కా. సా. 4-30ల 6-00కు.	1 పంచమి రా. 9-43 ఉత్తరాభాద్ర సా. 6-13 తె.వ. 5-21ల	8 ద్వాదశి ప.1-4, ఆరుద్ర ప.1-59, రా.వ. 2-31ల 4-11కు, తిథి త్రయోదశి	15 రవితి రా. 1-6 హస్త తె. 5-40 ప.వ. 12-2ల 1-50కు	22 దశమి ప. 10-3, మూల సా.4-55, ప.వ. 3-18ల 4-55కు రా.వ. 2-19ల 3-53కు	సూ.ఉ. - సూ.అ. 1 - 6-36 - 5-56 8 - 6-34 - 6- 0 16 - 6-30 - 6- 3 24 - 6-26 - 6- 6
MON సోమ ప. దు. 12-40ల వ్య.దు 2-56ల రా.కా. 6.7-30ల 9-00కు	2 షష్ఠి సా. 7-20 రేవతి సా. 4-30 శే.వ. 6-50కు	9 త్రయోదశి ప. 1-33, పునర్వసు ప.3-3, రా.వ. 11-34ల 1-16కు, తిథి చతుర్దశి	16 పంచమి రా. 3-44 చిత్త 24-0 ప.వ. 2-40ల 4-28కు	23 ఏకాదశి ప. 9-6 పూర్వాషాడ సా. 4-23 రా.వ. 11-58ల 1-29కు	పండుగలు 3 రథ సప్తమి సూర్య జయంతి 7 సర్వ ఏకాదశి 10 గురుమూఢ్య ప్రారంభం 11 మహా మాఘి 12 కుంభసంక్రాన్తిపుణ్యా 23 మత్తత్రయ ఏకాదశి 25 మహాశివరాత్రి 27 చంద్రదర్శనం
TUE మంగళ ప. దు. 8-52 ల రా. దు. 11-1 ల రా.కా. ప. 3-00ల 4-30కు	3 సప్తమి సా.5-17, అశ్విని ప. 3-6 ప.వ. 11-20ల 12-50కు రా.వ. 12-17ల 1-49కు	10 చతుర్దశి ప. 2-29 పుష్యమి సా. 4-34 తె.వ.6-24ల భానుసప్తమి	17 షష్ఠి తె. 6-10 చిత్త ప. 8-43 ప.వ. 2-58ల 4-45కు	24 ద్వాదశి ఉ.7-23, త్రయోదశి తె 5-2, ఉత్తరాషాడ ప. 3-8 సా.వ. 6-50ల 8-19కు	
WED బుధ ప. దు. 11-54ల రా. కా. ప. 12-00ల 1-30కు	4 అష్టమి ప.3-36 భరణి ప. 2-3, రా.వ. 1-43ల 3-16కు, తిథి అష్టమి	○ 11 పూర్ణిమ ప. 3-53 ఆశ్లేష సా. 6-31 శే.వ. 8-8కు, తిథి పూర్ణిమ	18 సప్తమి 24-0 స్వాతి ప. 11-32 సా.వ. 5-41ల 7-27కు వృద్ధ ప. 9-33ల సా.5-3కు	25 చతుర్దశి రా. 2-10 శ్రవణం ప. 1-18 సా.వ. 4-55ల 6-22కు	కార్తెలు : 6 రవిస్వ కార్తె ఉ 9-40 19 శతభిష కార్తె ప 2-15
THU గురు ప. దు. 10-23 ల వ్య. దు. 2-57ల రా.కా. ప. 1-30ల 3-00కు	5 నవమి ప. 2-19, కృత్తిక ప. 1-24 తె.వ. 5-15ల నైర.ప.10-41ల రా.9-4కు తిథి ద్వయం	12 బహుళ పాడ్యమి సా.5-43 మఘ రా. 8-52 ఉ.వ. 7-41ల 9-27కు తె.వ. 5-46ల	• 19 నవమి ప. 8-10 విశాఖ ప. 1-54 సా.వ. 6-11ల 7-54కు	• 26 అమావాస్య రా. 10-56 ధనిష్ఠ ప. 11-0 సా.వ. 5-26ల 6-52కు	
FRI శుక్ర ప. దు. 8-52 ల వ్య. దు. 12-40ల రా.కా. ప.10-30ల12-00కు	• 6 రవమి ప. 1-28, రోహిణి ప.1-10 శే.వ.-6-50కు సా.వ. 6-49ల 8-26కు తిథి ఏకాదశీ	13 విదియ సా. 7-55 పూర్వ ఫల్గుణి రా. 11-35 శే.వ. 7-33కు	20 అష్టమి ప. 9-33 అనూరాధ ప. 3-39 రా.వ. 9-29ల 11-9కు	27 ఫాల్గుణ శుద్ధ పాడ్యమి సా. 7-29, శతభిష ప. 8-25, పూర్వాభాద్ర తె. 5-41, ప.వ.2-56ల3-20కు	
